

కిషన్ బాగ్ డివిజన్ నందిముస్లాయి గూడ లో బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు ఎస్సీఆర్పీ సొసైటీ నాయకులతో కలిసి నివాళి అర్పిస్తున్న బహదూర్ పుర నియోజక వర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చిగుళ్ల సాయి కిరణ్..

నవతెలంగాణ-ధూల్ పేట్




బాపు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా చూడి బజార్ మాదిగ బంధుమిత్ర సంఘం కమిటీ సభ్యుడు సుమన్ కుమార్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, గోషామహల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి.యాదగిరి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కమిటీ నాయకులు..

నవతెలంగాణ-ధూల్ పేట్

అటు శోభయాత్ర.. ఇటు ఐపీఎల్ మ్యాచ్

- ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయాలి : సీపీలు
- హైదరాబాద్, రాచకొండ రెండు పోలీస్ కమిషనరేట్లలో భద్రత కట్టుదిట్టం



నవతెలంగాణ-సిటీబ్యూరో

శ్రీరామనవమి శోభ యాత్రతోపాటు నగరంలో ఐపీఎల్ మ్యాచ్ ఒకే రోజు ఉండడంతో హైదరాబాద్, రాచకొండ రెండు పోలీస్‌కమిషనరేట్ల అధికారులు అప్రమత్తమయ్యారు. శ్రీరామ నవమి వేడకల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ఇప్పటికే సమీక్షలు నిర్వహించారు. నవమి ఉత్సవాలు, శోభయాత్రలు, ప్రదర్శనలు, ఐపీఎల్ క్రికెట్ పోటీల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలు, భద్రతపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో శ్రీరామనవమి శోభ యాత్ర పూర్తిచేయాలని నగర సీపీ డీజీ సీవీ ఆనంద్, రాచకొండ సీపీ, ఐజీ సుధీర్‌బాబు కోరారు. శ్రీరామ నవమి శోభా యాత్ర 2010లో ప్రారంభమై అనతి కాలంలోనే దేశ వ్యాప్తంగా ఖ్యాతి పొందిందని గుర్తు చేశారు. శ్రీరామనవమి శోభా యాత్ర సీతా రాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామ శాల వరకు కొనసాగు తుందన్నారు. మధ్యాహ్నం 1గంటకు ప్రారంభించే శ్రీరామ నవమి శోభా యాత్ర శాంతియుతంగా, సంతోషంగా జరుపుకో వాలని కోరారు. ఇదిలావుండగా ఉప్పల్‌లో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ నేపథ్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశామని, శ్రీరామనవ మి, క్రికెట్ మ్యాచ్‌లు ఒకే రోజు ఉండడంతో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ప్రారంభం నుండి ముగింపు వరకు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశామన్నారు. పలు ప్రాం తాలల్లో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు విధించామని, శోభా యాత్ర శాంతియుతంగా జరిగేందుకు ప్రజలు, ఉత్సవ సమితి నిర్వాహకులు పోలీసు వారితో సహకరించాలన్నారు. ఇతర వర్గా లను కించ పరిచే విధంగా పాటలు, స్పీచ్‌లు లేకుండా చూసు కోవాలని నిర్వాహకులను కోరారు.

యువతరం సమైక్యంగా సన్నద్ధం కావాలి



- కేవీపీఎస్ నగర నాయకులు మహేందర్, కేవీపీఎస్ జిల్లా మాజీ కార్యదర్శి జి.రాములు

నవతెలంగాణ-అంబర్‌పేట

దేశానికి పట్టిన చీడ కులవివక్ష అంటరానితనం నిర్మూ లించడానికి యువతరం సమైక్యంగా సన్నద్ధం కావాలని కేవీపీఎస్ నగర నాయకులు మహేందర్, కేవీపీఎస్ జిల్లా మాజీ కార్యదర్శి జి.రాములు అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రావ్ 117 వ జయంతి సందర్భంగా అంబర్‌పేట జోన్ గోల్నాక చౌరస్తాలో ఉన్న, ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేవీపీఎస్ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్య దర్శి బి.సుబ్బారావు మాట్లాడు తూ 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం ప్రతీ నెలలో చివరి రోజు ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత గల ప్రభుత్వం దానిని విస్మరి స్తుందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులలో ప్రధానమైన భాగం ప్రతి వారంలో ఒకరోజు కుల వివక్ష నిర్మూలన కోసం ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు దానిని సైతం గాలికొది లేశారని తెలిపారు. నేటికి రాష్ట్రంలో దేవాలయ ప్రవేశాలు లేని గ్రామాలు బతుకమ్మ ఆడనీయకపోవడం, క్షవరం చేయకపోవడం రచ్చబండల మీద కూర్చొనియకపోవడం వాటర్ ట్యాంకుల దగ్గర నీళ్లు పట్టుకొనియ్యకపోవడం, పట్టణాలలో దళితులకు ఇండ్లు అద్దెకి ఇవ్వకపోవడం వంటి కుల వివక్ష రూపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. వీటిని నిర్మూలించడానికి అనేక చట్టాలు ఉన్నప్పటికీ దళితులను కేవలం ఓటు బ్యాంకు లాగా వాడుకొని వివక్షపై ప్రభుత్వాలు వారి బాధ్యతను విస్మరిస్తున్నా రని విమర్శించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో కుల వివక్షపై అధ్యయనం నిర్వహించి పూలే, అంబేద్కర్ జయం తులను పురస్కరిం చుకొని ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సిద్ధమవుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు సోమయ్యరాయిస్, తదితరులు పాల్గొన్నారు.

మహిళ బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా అమలు చేయాలి



- ఓబీసీ మహిళా సెంట్రల్ కమిటీ అధ్యక్షురాలిగా డాక్టర్ పోశం సునీత శ్రీనివాస్'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా అమలు చేయా లని ఓబీసీ సెంట్రల్ కమిటీ జాతీయ అధ్యక్షురాలు ఎం.భాగ్యలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఓబీసీ మహి ళా కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, దానకర్ణ చారీ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఓబీసీ మహిళా సెంట్రల్ కమిటీ అధ్యక్షు రాలిగా డాక్టర్ పోశం సునీత శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా ఆమె ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎం.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల మహిళలను నేటి పాలకులు కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా బిల్లు పాస్ కావడం కోసం గత రెండు దశాబ్దాలుగా జాతీయ ఓబీసీ మహిళా సమాఖ్య పోరాటం చేసి విజయం సాధిం చిందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి అందులో మహిళలకు 50 శాతం ఇవ్వాలని కోరారు.పోశం సునీత మాట్లా డుతూ ఓబీసీల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు కొనసాగిస్తామన్నారు .పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు బీసీ మహిళ బిల్లులో సముచిత స్థానం కల్పించాలన్నారు. ఈ సమావేశం లో నాయకులు యు.చిన్నయ్య, కె.పరమేష్, రాము, సుజాత, శిరీష, శ్రీనిధి, మట్టా జయంతి తదితరులు పాల్గొన్నారు.

'ఫార్మా కంపెనీల కోసం భూసేకరణ చేయరాదు'



నవతెలంగాణ-ముషీరాబాద్

ఫార్మా కంపెనీల కోసం భూసేకరణ చేయరాదు అని జస్టిస్ చంద్రకుమార్ తెలిపారు.రైతు సంక్షేమ సమితి ఆధ్వ ర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఓర్సు ఇంద్రసేనా అధ్యక్షతన జరిగిన సమావేశం లో జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా హజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నీటికొరతతో పంటలు కోతకు వచ్చే సమయానికి పంటలు ఎండిపోతు న్నాయి. దీనితో రైతులు తీవ్రమైన ఆవేదనతో వున్నందున తక్షణమే ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల ఆధారంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసి సరియైన గిట్టుబాటు ధరను ఇవ్వాలి, పంటలకు బీమా కల్పించి నష్ట పరిహారం చెల్లించాలి. రైతుల ఆత్మహత్యలను నివారించాలి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయానికి అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రభుత్వాలు కల్తీ విత్తనాల పరిశ్రమలపై ఉక్కుపాదం మోపి, కల్తీ విత్తనాల తయారీదా రులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే రైతుల నుండి ఎట్టి పరిస్థితుల్లో ఫార్మా కంపెనీల కోసం భూసేకరణ చేయరాదు, ఒకవేళ భూసేకరణ తప్పని పరిస్థితిలో చేయాల్సి వస్తె భూసేకరణ చట్టం 2013 ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం భూసే కరణ చట్టం 2013 కు చేసినటువంటి సవరణలను(రైతుల భూములు కంపనీల కోసం సేకరించేటప్పుడు అట్టి రైతు అంగీరారం అవసరం లేదు)వెంటనే రద్దు చేయాలన్నారు. హెచ్‌సీయూ భూములను తిరిగి యూనివర్సిటీకి అప్పగిం చాలని తెలిపారు. రైతు సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే భావసారూప్యంగల ప్రజాసంఘాలతో, రాజకీయ పార్టీలతో కలిసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాశం యాదగిరి, ప్రొఫెసర్ వినాయకరెడ్డి, సరస్వతీ న్యాయవాది, రైతు సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి ఒంగూరు నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్నాటి మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి సోమిడి శ్రీనివాస్,ఏలేశ్వరం వెంకటేష్, మెడీభావి ప్రభానంద్, వివిధ రైతుసంఘం నాయకులు, ప్రజాసంఘాలు తదితరులు పాల్గొన్నారు.

షీ టీమ్స్ లాగే హీ టీమ్స్ ఏర్పాటు చేయాలి



- పోలీస్ స్టేషన్లు, జైళ్లలో సైకాలజిస్ట్‌ను నియమించాలి
- తెలంగాణ సీనియర్ అడ్వకేట్ మామిడి వేణుమాధవ్, బిగ్ బాస్ ఫేమ్ ఆర్జే శేఖర్ బాషా

నవతెలంగాణ - ముషీరాబాద్

మహిళల రక్షణకు షీ టీమ్స్ ఉన్న విధంగా పురుషుల హక్కుల కోసం హీ టీమ్స్ ఏర్పాటు చేయాలని తెలంగాణ సీనియర్ అడ్వకేట్ మామిడి వేణుమాధవ్, బిగ్ బాస్' ఫేమ్, ఆర్జే శేఖర్ బాషా, హ్యూ మన్ రైట్స్ అసోసియేషన్ నేషనల్ డైరెక్టర్ జహంగీర్, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అనుమల జగన్, రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ దాస్, రఘునాథ్ అన్నారు. శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద లా స్టూడెంట్ కెవిన్ కృష్ణ ఆధ్వర్యంలో 'పురుషుల మీద తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురైన బాధితుల పేరిట నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ. సమాజంలో పురుషులకు రక్షణ లేకుండా పోయిందని వాపో యారు. మహిళలు తప్పుడు కేసులు పెట్టి వేధించడం వల్ల పురుషులు ఆత్మ హత్య చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు. కొందరు మహిళలు వ్యక్తి గత కారణాలతో పురుషులపై ఆధిప త్యాన్ని కొనసాగించాలని కేసులు పెట్టడం బాధిస్తుందన్నారు. అందుకు అనుగుణంగా మానసిక స్థితిని అవగాహనపరిచే విధంగా పోలీస్ స్టేషన్లు, జైళ్లలో సైకాలజిస్టను నియమించాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న తెలంగాణ హ్యూమన్ రైట్స్ లోకాయుక్త న్యాయమూర్తులు పదవిని వెంటనే భర్తీ చేయాలన్నారు. హ్యూమన్ రైట్స్ లోకాయుక్తలో పెండిం గ్ కేసుల త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ పెట్టవలసిందిగా కోరారు. ఈ కార్యక్ర మంలో లా స్టూడెంట్స్ క్రాంతి కుమార్, ప్రశాంత్, మిత్ర పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పరిరక్షణ ఉంటుందని ప్ర ముఖ రాజ్యాంగ నిపుణులు, న్యాయవాది, తమిళనాడు ఎంపీ.విల్సన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీ ఇంటలెక్చు వల్స్ ఫోరం, ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'సామాజిక న్యాయానికి 42 శాతం బీసీ రిజర్వే షన్లు దిక్సూచి' అనే అంశంపై శనివారం హైదరాబాద్, బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో సదస్సు నిర్వహించారు. ఈ సద స్సుకు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మెన్ టి.చిరంజీవులు అధ్యక్షత వహించగా... ఎంపీ విల్సన్, ఆల్ ఇండియా ఓబీ సీ కమిషన్ మాజీ చైర్మెన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య, మాజీ అడ్వకేట్ జనరల్ బీఎస్.ప్రసాద్, ప్రముఖ డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, ఓబీసీ లాయర్స్ జేఏసీ చైర్మెన్ రాజు, దేవరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ విల్సన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ మౌలిక స్వరూపానికి అనుకూలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు తీసుకువచ్చే పాలసీలు, చట్టాలను కోర్టులు కొట్టివేయ లేవని ఆయన వివరించారు.1994 సంవత్సరం నుంచే తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయ ని, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. తమిళనాడులో సామాజిక న్యాయ ఉద్యమ ఫలితంగా నేడు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయా నికి తమ రాష్ట్ర సీఎం ఛాంపియన్‌గా నిలిచారని చెప్పారు. .రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం వల్ల ఒక పెద్ద గోడ నిర్మించినట్టు అవుతుందని వివరించారు. ప్రస్తుతం భార తదేశంలో డీలిమిటేషన్ చేయడం వల్ల దక్షిణ భారతదేశంలో ఎంపీల సంఖ్య తగ్గి రేపు చట్టాలు తయారు చేయడంలో చాలా నష్టం జరుగుతుందన్నారు. ఓబీసీ కమిషన్ మాజీ చైర్మెన్, జస్టిస్ వంగాల ఈశ్వరయ్య మాట్లాడుతూ గతంలో చట్టం చేయ కుండా జీవోలు తెస్తూ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు తెస్తే ఆయా హైకోర్టులు, సుప్రీంకోర్టు కొట్టివేసిన పలు తీర్పులను ఫుటంకిస్తూ వివరాలు చెప్పారని, రాజ్యాంగం, చట్టాలు, రిజర్వేషన్లపై అవగాహన లేని వారు తమను విమర్శిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్.ప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ ఆధారాలతో కూడిన కులగణన లెక్కలు చట్టాలు లేకుండా జీవోలు తెస్తే కోర్టులు కొట్టివేశాయని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఉద్యమకారులు, సంఘాలు వివిధ రాజకీయ పార్టీల బీసీ నేతలందరూ ఏకమై బీసీల రిజర్వేషన్లు అమలుకై పోరాటాలు చేయాలని బీసీ ఇంట లెక్చువల్స్ ఫోరం చైర్మెన్ టీ.చిరంజీవులు పిలుపు నిచ్చారు. సంఘాల మధ్య నేతల మధ్య మనస్పర్ధలు వీడి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అందుకు అనుగుణంగా ఉద్యమం చేయాలని కోరారు.ఈ సందర్భంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ ఇంటలెక్చువల్స్ కోర్ కమిటీ సభ్యులు, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, కె.వి.గౌడ్, కోలా జనార్దన్, అవ్వారు వేణు, కొండల గౌడ్, బొమ్మ రఘురాం, ఒంటెద్దు నరేందర్, కిరణ్, వీరస్వామి, శ్రీకాంత్, శీను పాల్గొన్నారు.



బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని హెచ్.ఎ.ల్ లో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని, డిఫెన్స్ మినిస్టర్ దళిత జన బాందవులు మాజీ ఉప ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని హెచ్.ఎ.ల్ అంబేద్కర్ భవన్ లో ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ-బాలానగర్

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE CUM IX ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL-MALKAJGIRI DISTRICT. AT: MEDCHAL
OS.No.113 OF 2025

Between:
Thumkunta Mahendar and others ...Plaintiffs
And
The Tahsildar and another ...Defendants

To
All concerned, Defendant No.2
Please take notice that Plaintiff above named filed the above case OS. No. 113 of 2025 against Defendants for Declaration, Declaring the Plaintiff No.1 to 5 are the legal heirs of Thunkunta Narsa Goud @ Rajanarsiah Goud s/o. T.Rajaiah Goud in respect on Land, you are hereby required to appear in this court on 15/04/2025 may appear before the above said Court at 10:30 am either in person or through advocate on which intend to reply in support or defense and filing your counter etc. failing which the matter will be heard and decided exparte.

(By order of the Court)
V.LAKSHMAN GOUD
Advocate,
counsel for Plaintiff, 1-23-318, Bhoodevi Nagar, Alwal, Secunderabad, Cell: 9951183297.

Hon'ble I Addl. Junior Civil Judge-cum-XII Addl. Judicial Magistrate of First Class, Rajendranagar
O.S.No.650 of 2024

Between:
1.Smt.Annamraju Lalitha W/o Late A.Ramakrishna,
2.Mr.Annamraju Amogha Nada Ganesha
3.Miss.Annamraju Sri Durga Dhavala Chandrika
(All are R/o H.No.4-6-90/8/1, Tejaswi Nagar Colony, Attapur, Rajendranagar Mandal, Ranga Reddy District) ...Plaintiffs
AND
To whomsoever it may concern ...Defendants

The above plaintiffs have filed the above suit for declaration, declaring that they are the Class-1 iegai heirs of deceased Sri A. Ramakrishna, who died on 13.05.2013, and the plaintiffs are his wife and 2 children. The Hon'ble Court has directed me to call for objections by way of publication. Hence, if anybody has any objection, they may come and file with documentary proof on the next date of hearing i.e., on 09.04.2025.

KURITIV. PREM SWAMI NAIDU
ADVOCATE,
COUNSEL FOR THE PLAINTIFFS

IN THE COURT OF THE ADDL.JUNIOR FIRST CLASS MAGISTRATE: AT: BHONGIR.
E.P.No.34 of 2021 in O.S.No.2 of 2021

Between:
Bonu Ramamurthy ...Decree Holder/plaintiff.
and
Mir Azam and another ...Judgement Debtors/Defendants.

To
Meer Azam S/o Meer Kazam Ali, aged 44 years, occ:Pvt.employee, R/o P.No.1008, Asbestoes colony, Near Ayyappa Swamy Temple, Jagadagirigutta, Balanagar Mandal, Medchal-Malkajgiri District ...J.Dr.No.1\Defendant.
Please take notice that the above named decree holder filed the above E.P. for execution of the decree passed by this Honourable court. The above case is posted on 17.4.2025 for your appearance either in person or through your counsel, for registration of the sale deed in favour of the Decree holder Hence you are directed to appear before the said court on 10.30A.M. Failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
B.S.S.Prasad,
Advocate,
Plot No.19, Phase-V, Self Finance colony, Mobile: 9848025209

IN THE COURT OF HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B.NAGAR
I.A.NO.1321 of 2024 In O.P.NO.318 of 2017

Between:
N.Ramulu and others ...Petitioners/Petitioners
AND
Narayana and others ...Respondents/Respondents

To
Md.Ismail S/o.Mohd. Mustan, Aged about 22 years, Occ: Driver, R/o.H.No.13-1-1158/73, Asif Nagar, Hyderabad-500028. ...Proposed Respondent No.4
Please take notice that the above Petitioners filed the Petition for impleading you as the proposed Respondent No.4 in O.P.No.318 of 2017 and same is coming up for your appearance and counter before the above said Hon'ble Court on 23-04-2025 at 10.30 A.M. You are therefore hereby requested to appear and file counter before the above said Hon'ble Court on the above said date and time, otherwise you will be set exparte and the Hon'ble Court proceed with the case in your absence.

// By order of the Court//
Krishna Namala,
Advocate,
R/o. H.No.2-3-64/1/16/A, Namala Nilayam, Tirumala Nagar, Amberpet, Hyderabad - 500013 Cell No.8121909090

NOTICE TO THE DEFENDANT NO.4
IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON
O.S.NO. 899 OF 2021

Between:-
Narra Rameshwar Reddy ...Plaintiff
AND
Purma Ram Reddy and others ...Defendants

To,
Defendant No.4: Purma Srinivas Reddy, S/o Ram Reddy, aged: 38 years, Occ: Agriculture, R/o. H.No. 1-7-8/1, Habsiguda, J.S.N Colony, Hyderabad - 500007.
Please take notice that the plaintiff filed a suit for declaration of title and injunction against you before the above said Honourable court. The Summons issued to you were returned unserved as you are not residing in the given address. The plaintiff is unaware of your where about. Thus you are hereby required to attend the above court on **24-04-2025 at 10:30 A.M** i.e., personally or duly attend the court on the above said date, the matter will be decided in your absence..

// BY ORDER OF COURT/ /
M. JAN REDDY B.A, B.L
ADVOCATE
Jangaon Date:04-04-2025 **Jangaon, Cell:98495885196**

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE, M.M. DISTRICT. AT: MEDCHAL
O.S No. 810 OF 2022

Between:
Smt. Tadiboina Anitha ... Plaintiff
And
Bandi Sandhya Rani & others ... Defendants

To,
Ramidi Sreenath Reddy S/o Ramidi Venkat Reddy, Aged about 48 years, Occ: Business, R/o Plot No 48, Bhavyas Alluri Meadows, Kondapur, Serilingampally, Hyderabad. T.S. -500084.
Please take notice that the above Plaintiff herein has instituted above suit for for Perpetual Injunction and for Declaration to Declare the sale deed Doct. No. 44 of 2021 & 45 of 2021 as null and void and not binding against you and others vide O.S.No. 810 of 2022 on the file of Hon'ble III Addl. Junior Civil Judge, M.M. District, and the said case is coming for the appearance of you i.e. Defendant No.3 in above suit and I.A. No. 312 of 2022 and the matter is posted on 21-04-2025 for your appearance in Suit as well as in I.A. If Defendant No.3 fails to appear in the above matter through his Advocate or person on above said date at 10:30 A.M., before the Hon'ble Court or otherwise the matter will be adjudicated on merits.

\\By the orders of the Hon'ble Court //
-Sd/-
C. Hanumanth Reddy,
ADVOCATE
Flat No. 105, Shree Venkata Sai Estate, Beside Police station, Medchal Village, Mandal & District, Mobile 98480 89670.

IN THE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE R.R. DISTRICT: AT: L.B. NAGAR
O.S.No.177 of 2021

Between:
R.Badri Singh ...Plaintiff
And
Ramulu & others ...Defendants

To
Anthony A.George, S/o. A.K.Anthony, R/o. Begumpet. Hyderabad ...Defendant No. 13
Please take notice that our client R. Badri Singh, Sto. Late. R. Rajaram Singh has filed the above suit against Ramulu & Others including yourself who is the Defendant No. 13 herein on the file of the Hon'ble V Addl. District Judge, R.R. District, At. L.B. Nagar seeking relief to pass a Judgment and Decree to declare our Client viz., R. Badri Singh as the absolute owner and possessor of the Suit Schedule Property ie the Land Admeasuring Ac. 14-33 Guntas, in Sy. No. 446 of Vattinagulapally Village. Rajendra Nagar Mandal, presently comes under the limits of Gandipet Mandal, R.R. District and also for consequential relief to declare the Registered Documents such as (1) Document No. 7133/1998, dated 17-09-1998 (2) Document No. 7234/1998, dated 21-09-1998 (3) Document No. 7235/1998, dated 21-09-1998, (4). Document No. 7233/1998, dated 21-09-1998 (5). Document No. 6116/2002, dated 25-07-2002, (6) Document No. 3739/2005, dated 24-03-2005. (7). Document No1260/2008 dated 08-04-2008 & (8) Document No. 1261/2008, dated 08-04-2008 as null, and void and they are not binding on the Plaintiff and the same is posted to 22-04-2025 for your appearance. In spite of this Notification/Publication, if you fail to attend before the above mentioned Hon'ble Court on 22-04-2025 at 10:30 A.M., the Hon'ble Court will be pleased to pass an appropriate order against you as per the material available on record

//BY ORDER OF THE COURT//
KANTEM NANDAIAH
Advocate
Shop Nos. 6 & 7 of H. No.1-8-52 2/36 Ground Floor, S. V's Papaiah Estate, Metro Rail Pillar No. 1117, Chikkadpally. Hyderabad-500020. Cell: 9347219248

మహారాజశ్రీ గౌరవ ఖమ్మం రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, ఖమ్మం నందు
O. S. No. 96/2024

బిట్వీన్ :
పిట్టల శ్రీనివాస్ ....వాది
మరియు
హరి దేవి ప్రసాద్ మరియు ఇతరులు ....ప్రతివాదులు

టు:
1) హరి దేవిప్రసాద్, తండ్రి: ఆల్ఫోన్సా హరి, వయస్సు: 33 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: MC-128, బొంబాయి కాలనీ ఏరియా, ఓం శక్తి దేవాలయం, పి.వి. కాలనీ, మణుగూరు పట్టణం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..
మరో అడ్రస్: హరి దేవిప్రసాద్, తండ్రి: ఆల్ఫోన్సా హరి, వయస్సు: 33 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఫ్లాట్ నెం. 507, బ్లాక్-A, హాల్ మార్క్ VICINIA అపార్ట్మెంట్, Near: మై హెూం అవతార్ అపార్ట్మెంట్, నార్సింగ్, పుప్పాల గూడ, K.V. Ranga Reddy జిల్లా..
2) మాత్సృ స్పజన్, తండ్రి: జలాందర్, వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం,R/o. ఫ్లాట్ నెం. 503, సాయిరాం టవర్స్, మిథిలా నగర్, ప్రగతి నగర్, నిజాం పేట, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా.. హైదరాబాద్
మరో అడ్రస్: మాత్సృ స్పజన్, తండ్రి: జలాందర్, వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, R/o. D.5-2/9, గొల్లబజార్, భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..

నోటీసు

పైన పేర్కొన్నటువంటి మీరు ప్రతివాది నెం. 1 మరియు నెం. 2 గా ఉన్న పైన చూపించిన దావా నందు మీరు ఉద్దేశ పూర్వకంగా కోర్టు నోటీసులు తీసుకొనుట లేదు. కావున కోర్టు వారి అనుమతి తో ఇట్టి నోటీస్ ఇవ్వనైనది. ఇట్టి **దావా యొక్క వాయిదా ది 21-04-2025** న ఉదయం గం. **10-30** ని. లకు పైన చూపిన కోర్టు లో మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరు కావలసినది గా తెలియ పరచనైనది. లేనిచో మీ తరపున వాదనలు లేనట్టుగా భావించ బడును.

(కోర్టు వారి అనుమతి తో)
శ్రీ కాసర రాజశేఖర్ రెడ్డి, వజ్రాల శ్రీలత,
భద్రాచలం ది.5.4.2025 న్యాయవాదులు, ఖమ్మం.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, CHEVELLA, R. R. DISTRICT AT: CHEVELLA.
O.S.NO. 413 OF 2023.

Between:
Sri. ShaikNaseem ...PLAINTIFF
Vs.
Sri. Mukesh Agarwal ...DEFENDANT

NOTICE/ SUMMONS

To,
Sri. Mukesh Agarwal, S/o. Ratan Lal Agarwal, aged about 41 years, Occ: Business, R/o. H.No. 10-3-3/28, East Marredpally, Behind Shenoy Nursing Home, Marred pally, Hyderabad.
Sir,
Please take notice/summon that the above named plaintiffhave filed the above Suit for Specific Performance Agreement of sale dated 15-9-2022in respect of agriculture land bearing Sy.No. 394/A/2 adm. Ac. 0-10 guntas of Pedda mangalaram village, Moinabad Mandal, Ranga Reddy District. In the above case you are the defendant andit is posted on 21-04-2025 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned court at 10-30 AM on 21-04-2025. Otherwise the matter will be decided in ex-parte.

//BY ORDER OF THE COURT//
Sri B. GURUVA REDDY,
Advocate,
H.No.4-19-2/1, DwarakaRestaurent, Near BandlagudaJargir 'X' Road, Don Bosco Post, Gandipet Mandal, Ranga Reddy Dist - 500 086, Telangana.
Ph: 9440492354
9390492354

IN THE COURT OF THE Ist ADDL DISTRICRT AND SESSIONS JUDGE SANGAREDDY COURT,AT :SANGAREDDY
O.S.NO. 87 OF 2019

Between
Smt.N.Rukkamma and another ....Plaintiff
AND
N.Saritha and Others ....Defendents

To,
1. T. Shiva Koteswara Rao S/o T.Venkateswara Rao, R/o Flat no 103, N Block, CBR enclave, Madinaguda ,Hyderabad D26
2. K Jaya W/o K. Shiva Shanker Goud , R/o H.no.12-12-433/2, Bharat nagar,Kukatpally Hyd D36
3. Mohammad Asif S/o Ismail R/o H.no.1-6-380, Zamistanpur, Musheerabad Hyderabad D40
4. Mohd Quader Mohiuddin S/o Mohd Rahimuddin R/o H.no.2-2-695/A/6 ,Lalbagh,Amberpet Hyd D42

Please take notice the above said suit is field against you all for Partition and Separate possession, on the above Hon'ble court . You the above defendants are not attending the court, as such the court has ordered to issue this publication. Therefore you are directed to appear before Hon'ble Court on **11-4-2025** at 10.30 am either in person or through your Advocate , failing which the matter will be decided in your absence.

// By The Order of The Court//
P.Anil Reddy,
Advocate,
Sangareddy.
Contact no 9441079640

తమిళనాడులో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డా.నరేష్



నవతెలంగాణ-ఓయూ

ప్రతిష్టాత్మకమైన న్యూక్లియర్ రియాక్టర్ల ప్రపంచవ్యాప్తంగా పేరు పొందిన ఇందిరా గాంధీ అణు పరిశోధనా సంస్థ, కల్పక్కం తమిళనాడులో జరిగిన మూడు రోజుల కాన్ఫరెన్స్‌లో ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్ర పరిశోధకులు డాక్టర్ పల్లాటి నరేష్ తన పరిశోధనలు సమర్పించి ప్రముఖుల మన్ననలు అందుకున్నారు. మెటీరియల్స్ వాటి జీవ, రేడియోధార్మిక అనువర్తనాలపై తను చేసిన పరిశోధనలు మాక్స్ 25 కాన్ఫరెన్స్‌లో వివరించారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పరిశోధనా సంస్థల నుండి అనేకమంది శాస్త్రజ్ఞులు శాస్త్రవేత్తలు హాజరైన ఈ శిబిరంలో పాల్గొని ఉస్మానియా కీర్తిని చాటారు. పల్నాటి ప్రస్తుతం సైఫాబాద్ సైన్స్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) గా పనిచేస్తున్నారు..

చలివేంద్రం ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్‌లో బోడి గంగ ప్రసాద్ ఏర్పాటు చేసిన నాయి బ్రాహ్మణ సభలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానం, చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు, కాంగ్రెస్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శప్రాయం

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి
- జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా నిలిచిన భారత మహానాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని జీహెచ్ ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అన్నారు. డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని, శనివారం జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. డా.బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా సామాజిక సమానత్వానికి అంకితభావంతో పనిచేసిన గొప్పనేతయని, ఆయన సేవలు స్ఫూర్తిదాయకమని, వారి జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం నూతన భారత నిర్మాణంలో కీలకపాత్ర వహించారన్నారు. ఆయన వివిధ మంత్రిత్వ శాఖల్లో పలు బాధ్యతలు చేపట్టి ప్రజాసేవకు అంకితమయ్యారని, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో ఆయన పాత్ర అమూల్యమైనదని వారి సేవలను కొనియాడారు. డా. జగ్జీవన్ రామ్ ఆశయాలు, ఆలోచనలతో ఉద్యోగులు, యువత సమాజంలో సమానత్వం, సౌభ్రాతత్వం పెంపొందేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివకుమార్ నాయుడు వేణు గోపాల్, చంద్రకాంత్ రెడ్డి, వేణుగోపాల్, యాదగిరిరావు, అకౌంట్ ఎగ్జామినర్ వెంకటేశ్వ రెడ్డి, సీపీఆర్ఓ మహమ్మద్ ముర్తుజా అలీ, ఏఎంసీ జీవన్ కుమార్, సూపరింటెండెంట్ సక్కు బాయి తదితరులు పాల్గొని జాగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

కిక్కు దిగింది...

- వారంలో 1029 కేసులు
- అధిక సంఖ్యలో చిక్కిన యువకులు
- 41 మంది జైలుకు తరలింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో అధిక శాతం రోడ్డు ప్రమాదాలు వాహనదారుల నిర్లక్ష్యంతోపాటు, మద్యం సేవించి వాహనాలు నడిపించడంతో చోటు చేసుకుంటున్నాయి. మద్యం బాబుల ఆగడాలను కట్టడి చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు ఆకస్మిక తనిఖీలను నిర్వహించి వారిని పట్టుకుంటున్నారు. అయినా కొందరు వాహనదారులు అవేమీ పట్టించుకోకుండా అర్థరాత్రి వరకు ఫూటుగా మద్యం సేవించి రోడ్లపై హంగామా సృష్టిస్తున్నారు. అలాంటి వారి ఆగడాలకు ట్రాఫిక్ పోలీసులు బ్రీత్ ఎనలైజన్‌తో అడ్డుకట్ట వేస్తున్నారు.

వారి సంఖ్యే అధికం

గత నెల 29 నుంచి ఈ నెల 4 వరకు నగర పోలీస్ కమిషనరేట్ పరిధిల్లో (వారం రోజులపాటు) వివిధ ప్రాంతాలల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించారు. నగర వ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 1029 మంది మందుబాబులు పోలీసులకు చిక్కారు. వారిపై కోర్టులో ఛార్జ్‌షీట్ నమోదు చేశారు. వారిని నాంపల్లి మెట్రోపాలిటన్ మెజీస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టడంతో 41 మందికి జైలు శిక్ష, జరిమానాలు విధించారు. మిగిలిన వారికి జరిమానాతోపాటు హెచ్చరించి పంపించారు. పట్టుబడిన వారిలో 28 మంది 18 నుంచి 20 మధ్య వయసున్నవారు కాగా, 21 నుంచి 30 వయసు మధ్యగల యువకులు అధిక సంఖ్యలో ఉన్నారు. వారు 419 మందికాగా, 31 నుంచి 40 ఏండ్లవారు 305 మంది పట్టుబడ్డారు. 41 నుంచి 50లోపువారు 180కాగా, 51 నుంచి 60 వయస్సు గల వారు 72, ఇక 61 సంవత్సరాలకు పైబడిన వారు 25కిపైగా ఉన్నారు. అందులో 1025 మంది పురుషులుకాగా నలుగురు మహిళలున్నారు. అందులో 886 మంది ద్విచక్ర వాహనదారులుండగా, 37 మంది ఆటోలు, 102 కార్ల యజమానులున్నారు. 4 హేవీవెహికిల్స్ వారు ఉన్నారు. కొందరి డ్రైవింగ్ లైసెన్స్‌లను సైతం రద్దు చేశారు.

అవసరమైతే కళాశాలలకు సమాచారం..

మద్యం సేవించి వాహనాలు నడిపిస్తూ పట్టుబడిన వారిని కోర్టులో ప్రవేశపెడుతున్నామని జాయింట్ కమిషనర్, ట్రాఫిక్ బాస్ జోయల్ డేవీస్ తెలిపారు. అంతేకాకుండా వారి తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు సమాచారం అందిస్తున్నామని వివరిం చారు. తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. మరోసారి పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే కళాశాలలకు సైతం సమాచారం పంపిస్తామన్నారు.

ఘనంగా ఓయూ అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీలు



నవతెలంగాణ-ఓయూ

అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీల్లో భాగంగా రెండో రోజు విద్యార్థుల సజనాత్మక ప్రతిభతో ఠాగూర్ ఆడిటోరియంలో ఉల్లాసంగా ఉత్సహంగా గడిపారు. శాస్త్రీయ సంగీతం నుంచి సమకాలీన రాగాల వరకు విభిన్న శైలిలో విద్యార్థులు సంగీత విభాగంలో తమ ప్రతిభను ప్రదర్శించారు. భారతీయ, పాశ్చాత్య జానపద సంగీతం మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. బృంద గానం, సోలో, భారతీయ, వెస్టన్, జానపద కళారీతులతో యువతీ యువకులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ఓయూ అనుబంధ కళాశాలల నుంచి పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థులతో ఠాగూర్ ఆడిటోరియం సందడిగా మారింది. సంగీత విభాగంలో పోటీలకు ప్రఖ్యాత సంగీత నిపుణులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. మరోవైపు ఉపన్యాస పోటీలకు కూడా మంచి స్పందన కనిపించింది. విద్యార్థులు తమ ఆధునిక ఆలోచనాత్మక ప్రసంగాలు చేశారు. ఉపన్యాస పోటీలకు ప్రొఫెసర్ బి. మంజుల. డాక్టర్ నవీన్ సౌద న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. 188 కళాశాలల నుంచి 800 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పైగా రెండు రోజుల పాటు జరిగిన ఉస్మానియా అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారి జాబితాను వచ్చే వారం ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు. జాబితాను నేరుగా ఆయా కళాశాలలకు అందజేయనున్నట్లు వివరించారు. బృంద విజేతలు, వ్యక్తిగత ప్రదర్శనల్లో విజేతలు మరో సారి ఓయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎప్రిల్ 26న తమ ప్రతిభను మరోసారి ప్రదర్శిస్తారు.ఆ రోజే బహుమతులు ప్రదానం చేయనున్నట్లు ప్రొ.రాజేందర్ నాయక్ పేర్కొన్నారు.

విద్యార్థి వ్యవహారాల డీన్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను విద్యార్థి సంక్షేమ వ్యవహారాల డీన్ ప్రొ. బి రాజెందర్ నాయక్ సమన్వయం చేశారు. ఓయూ యూత్ వెల్ఫేర్ అధికారులు ప్రొఫెసర్ కవితా దేవి, ప్రొఫెసర్ లింగప్పతో పాటు ప్రొఫెసర్ ఎస్. సుశీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఒకే కుటుంబంలో ఆరుగురి అదృశ్యం..



నవతెలంగాణ-కంటోన్మెంట్

బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల అదృశ్యమైన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తుల ఆచూకీ ఇంకా లభించలేదు. వివరాల్లోకెళ్తే.. బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ బోయిన్ పల్లి ఏడుగుళ్ల సమీపంలో నివాసముంటున్న మహేష్, ఉమా దంపతులు తమ ముగ్గురు పిల్లలతో పాటు సంధ్య అనే మరొక కుటుంబ సభ్యురాలు ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయారు. మహేష్ బోయిన్‌పల్లిలో నీటి సరఫరా కేంద్రంలో ఆపరేటర్ చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు. పోలీసులకు గురువారం మహేష్ బావ బిక్షపతి వారు అదృశ్యమైనట్టు ఫిర్యాదు చేశాడు. మహేష్ ఉమా దంపతులు తమ పిల్లలైన రిషి, చైతు, శివన్‌లతో పాటు సంధ్యను కూడా తమతోపాటు బయటకు తీసుకెళ్లినట్టు పోలీసులు తెలిపారు. ఆరుగురు కుటుంబ సభ్యులు బయటకు వెళ్లినట్టు ఫిర్యాదుదారుడు బిక్షపతికి ఇంటి యజమాని చెప్పినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఒకేసారి ఆరుగురు కుటుంబ సభ్యులు ఇంటి నుండి బయటకు వెళ్లి ఆటో బుక్ చేసుకుని బోయిన్‌పల్లి నుంచి ఇమ్లీబన్ బస్ స్టాప్ వరకు వెళ్లినట్టు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి ఎటు వెళ్లారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అదశ్యం కింద కేసు నమోదు చేసుకున్న బోయిన్‌పల్లి పోలీసులు సీసీ కెమెరాలు ఆధారంగా వారి ఆచూకీ గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.



5 నుంచి 15 వరకు జార్జిరెడ్డి అమరత్వ యాదిలో సంస్మరణ సభలు

- జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ-ఓయూ

ఇండియన్ లెజెండరీ లీడర్, యువ మేధావి,ఓయూ అరుణ తార జార్జిరెడ్డి అమరత్వ యాదిలో ఏప్రిల్ 5 నుంచి 15 వరకు జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంస్మరణ సభలు విస్తతంగా నిర్వహిస్తున్నట్లు జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి , రాష్ట్ర సహాయ కార్యదర్శి మందా సురేష్‌లిలు తెలిపారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఓయూలో ప్రెస్ మిట్ నిర్వహించి మాట్లాడారు. ఓయూ దివంగత విద్యార్థి నేత జార్జి రెడ్డి అమరత్వ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. సంస్మరణ సభలు ముగింపుగా ఏప్రిల్ 15 న ఓయూలో రాష్ట్ర స్థాయి సంస్మరణ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. జార్జి రెడ్డి పి. డి.ఎస్.యూ ఓయూ ప్రధాన కార్యదర్శి రుక్మత్ పాషా, గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి, సహాయ కార్యదర్శి కోటేశ్వర్, జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ ఓయూ నాయకులు సతీష్, సంతోష్, క్రాంతి, తిరుపతి, రంజిత్, శ్రీను పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శం

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్
- పలు ప్రాంతాల్లో జగ్జీవన్ రామ్‌కు నాయకుల నివాళ్లు



నవతెలంగాణ-కంటోన్మెంట్

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శమనీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు.జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ : రహమత్ నగర్ సర్కిల్, ఎస్పిఆర్ హిల్స్ బీజేఆర్ నగర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహనికి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ చేసిన కషిని ప్రముఖంగా ప్రస్తావిం చారు. జగ్జీవన్ రామ్ దేశ మాజీ ఉప ప్రధానమంత్రి అని, ఆయన చేసిన కృషికి భారతరత్నతో సత్కరించారని చెప్పారు. కాంగ్రెస్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



సొంత నిధులతో జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కార్పొరేటర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తన సొంత నిధులతో డివిజన్ జీహెచ్ఎంసీ వార్డ్ ఆఫీస్ ఎదురుగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు శనివారం ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల రహిత



బంజారా హిల్స్ : ప్రజా సేవలో నిస్వార్థంగా సేవలందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శమనీ ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి తెలిపారు.శనివారం నియోజకవర్గంలోని లైబ్రరీ సర్కిల్ (బడా గణేష్) వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కేక్ కట్ చేశారు. కార్యనిర్వాహకులతో పాటు దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ : బలంరాయి చౌరస్తాలో ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డితో పాటు కంటెస్టెడ్ ఎమ్మెల్యే నివేదిత, మాజీ సభ్యురాలు అనిత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఓయూ : ఓయూ లైబ్రరీ కాంట్రాక్ట్ ఉద్యోగి ఇస్లావత్ వెంకన్న (రాక్ ఆర్టిస్ట్)ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఓయూ సరస్వతి దేవాలయం సమీపంలో తాను రాళ్ళ మీద గీసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. రాజేందర్, రమేష్, గణేష్ ,విజయ్, సుధాకర్ ,ప్రశాంత్ పాల్గొన్నారు.





పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ వద్ద టీసీఓఎస్ తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, ఎంఎస్పీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ్రపల్లి శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు మస్కు యాదగిరి కాజా భాయ్, ఎమ్మార్పీఎస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం నాయకులు మునిరాతి రామకృష్ణ,శ్రీనగర్ కాలనీ సమన్వయకర్త పురుషోత్తం, వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు మారేపల్లి వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మన అనే మానవత్వాన్ని చాటిన జగ్జీవన్ రాం

- కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డా. కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపట్

నా అనే స్వార్థం వీడి మన అనే మానవత్వాన్ని చాటిచెప్పిన వ్యక్తి బాబు జగ్జీవన్ రాం అని కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డా. కోట నీలిమ అన్నారు. అమీర్‌పేట్ డివిజన్‌లో జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలువేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, వారి న్యాయ, సామాజిక సంస్కరణలకు నిరంతర పోరాటం సాగించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. ఇటువంటి సంఘ సంస్కర్తలు, స్వచ్ఛ రాజకీయ నాయకులు చాలా అరుదుగా ఉంటారనీ, వారు తరతరాలకీ స్ఫూర్తిదాయకమన్నారు.కార్యక్రమంలో అమీర్‌పేట్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బేగంపేట్ : రాంగోపాల్‌పేట డివిజన్‌లోని రాణిగంజ్ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్, పార్టీ కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



జగ్జీవన్ రామ్‌కు డిప్యూటీ మేయర్ నివాళి

నవతెలంగాణ-ఓయూ

తార్నాక డివిజన్ శాంతి నగర్ ఇసుక బావిలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ,టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ. ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు జగ్జీవన్ రామ్ అన్నారు.అతిచిన్న వయసులోనే తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో కీలక శాఖల బాధ్యతలను నిర్వహించారన్నారు. తరువాత కాలంలో భారత ఉపప్రధానిగా దేశానికి అద్వితీయమైన సేవలను అందించారని గుర్త చేశారు. దళితులకు రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కులను ప్రసాదిస్తే, వాటిని చట్టరూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ కృషి చేశారన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



బోరబండ డివిజన్‌లోని బోరబండ బస్ స్టాప్ వద్ద జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహనీయుని చిత్ర పటానికి బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వినాయక రావు నగర్ బస్తీ అధ్యక్షులు ఆనంద్, చెట్టి దేవేందర్ ,బాలరాజ్ గౌడ్, రాజు, లక్ష్మణ్ గౌడ్, కాసుల మహేష్, జై బీమ్ యాదయగిరి, శంకర్, మున్నా, ఖలీం, అన్వార్, కష్ణ, ఫెరోజ్, లక్ష్మి నాయక్, మహేశ్వరి, వెంకటలక్ష్మి, వైజయంతి, తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ - జూబ్లీహిల్స్ .



శ్రీ రామ నవమి వేడుకలకు అందరూ ఆహ్వానితులే

- కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

నవతెలంగాణ- జూబ్లీహిల్స్.

రహమత్ నగర్ డివిజన్‌లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తెలిపారు. నవమి వేడుకలకు అందరూ ఆహ్వానితులేనన్నారు. శనివారం రహమత్ నగర్‌లోని కార్యాలయంలో డివిజన్ నాయకులతో సమావేశమై ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే అన్ని మతాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ గౌరవించే పార్టీ అన్నారు. ఎస్పీఆర్ హిల్స్‌లోనిమైదానంలో 6వ తేదీన జరగబోయే శ్రీరామనవమి కళ్యాణాన్ని వైభవంగా, ఆధ్యాత్మికంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం శ్రీరామనవమి వేడుకల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బీసీ పోరు గర్జన విజయవంతం..

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ - బంజారా హిల్స్

గల్లీలో మొదలైన బీసీ ఉద్యమం చరిత్రలోనే మొదటిసారిగా బీసీల పోరుగర్జన మహాధర్నాగా ఈ నెల 2న ఢిల్లీ జంతర్మంతర్ వద్ద విజయవంతంగా నిర్వహించామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. భారతదేశంలోని జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల్లో బీసీ రిజర్వేషన్లపై చర్చకు వచ్చేలా మహాధర్నా జరిగిందన్నారు. ఈ మహాధర్నాకు 29 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు,16 రాజకీయ పార్టీల ప్రతినిధులు,వివిధ పార్టీలకు చెందిన 32 మంది ఎంపీలు,హాజరయ్యారని చెప్పారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు అండగా,మద్దతుగా నిలిచేందుకు మహాధర్నాకు హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసి (ఎంఐఎం), డా.కె.నారాయణ (సీపీఐ), ఎమ్మెల్సీ కోదండరామ్ (టీజేఎస్, మనోజ్, సంజయ్ యాదవ్ (ఆర్జేడీ), నారాయణ (ఎస్పీ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ), ఇంద్రజిత్సింగ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ పోరుగర్జన ట్రయల్ మాత్రమేనని, అన్ని రాష్ట్రాల్లో పర్యటించి, మున్ముందు బీసీల సత్తా ఏంటో బీజేపీకి చూపిస్తామన్నారు. ఈ పోరుగర్జన స్ఫూర్తితో 29 రాష్ట్రాల రాజకీయ ప్రతినిధులతో ఈ నెలాఖరులో రాజకీయ ప్రిలిమినరీని హైదరాబాద్‌లో నిర్వహిస్తామన్నారు.మే రెండో వారంలో 10లక్షల మందితో బీసీల సింహగర్జన పరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నేతలు కనకాల శ్యాం, కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ విక్రమ్ గౌడ్, మహిళా విభాగం ప్రధానకార్యదర్శి స్వర్ణ, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

ప్రజల దాహం తీర్చడానికి చలివేంద్రాలు తోడ్పడతాయి



నవతెలంగాణ- మేడ్చల్

పేద ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని రాజబొల్లారం తండా మాజీ ఎంపీటీసీ అంకితా రవి అన్నారు. మేడ్చల్ చెక్ పోస్ట్ నుండి మజీద్ పూర్ వెళ్లే దారిలో రాజబొల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని క్షేత్రగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమాన్ వద్ద అంకిత రవి ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ దారిలో ప్రయాణించే ప్రయాణికులు, ఆలయానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఇక్కడ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా వారు తెలిపారు. కార్యక్రమంలో మాలోత్ పాండు నాయక్,మాలోత్ రాజు నాయక్,మాలోత్ రవి నాయక్, కాట్రోత్ సాయికుమార్ పాల్గొన్నారు.

దంత వైద్య సేవలను వినియోగించుకోవాలి

- కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

పీహెచ్‌సీలో నిర్వహించే రకరకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలతో పాటు, దంత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నారని, దీనిని వినియోగించుకోవాలని కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి అన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవల ఏర్పాటు చేసిన దంత వైద్య సేవలకు సంబంధించిన పరికరాలను ఆరోగ్య కేంద్రం చైర్మెన్, కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దంత వైద్య సేవలకు సంబంధిత పరికరాలు పెట్టడం చాలా సంతోషకరం అని డాక్టర్లను ప్రశంసించారు. ప్రజలందరూ దంత సమస్యలకు ఉచితంగా సేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమములో డాక్టర్ థెరిసా రెడ్డి, వినోద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ టాప్

- ప్రశంసలు అందుకున్న కమిషనర్ త్రిశేశ్వర్ రావు
- ప్రజల భాగస్వామ్యంతోనే నగర సమగ్రాభివృద్ధి
- మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి స్థానం దక్కించుకుంది. ఈ ఏడాది రూ.23.72 కోట్లకుగానూ రూ.20.90 కోట్లు వసూలయ్యాయి. దీంతో 88 శాతంతో జిల్లాలో మొదటి స్థానం, కార్పొరేషన్లలో మొదటిస్థానం, రాష్ట్రంలో 10వ స్థానం దక్కించుకుంది. పన్నుల చెల్లించేపులో ప్రజలకు అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించారు. దీంతో ఈ ఘనత దక్కింది. ఇందులో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ డా. శ్రీదేవి చేతులమీదుగా మున్సిపల్ కమిషనర్ త్రిశేశ్వర్ రావు జ్ఞాపికను అందుకున్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఈ ఘనత దక్కిందని, తద్వారా ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంలో దోహదపడుతుందని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి ఆదర్శంగా నిలిపిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

వెంకటేశ్వర నగర్ పార్కు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని హెచ్‌బీ కాలనీ వెంకటేశ్వర నగర్ మున్సిపల్ పార్కు సుందరీకరణ పనులు పూర్తికావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్కు వాకర్స్‌కు, సాయం కాలం కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించే డివిజన్ ప్రజలకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి, వీరభద్రరావు, బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, భాగ్యమ్మ, జ్యోతి, భారతి కాలనీవాసులు తదితరులున్నారు.

త్వరలో అంబేద్కర్ వంతెనపై నుంచి రాకపోకలు



- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ - చర్లపల్లి

అంబేద్కర్ విగ్రహం వంతెనపై నుండి త్వరలోనే రాకపోకలు ప్రారంభం అవుతాయని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. నాచారం డివిజన్‌లోని భవానీ నగర్ రోడ్డులో నాచారం పెద్ద నాలాపై అంబేద్కర్ విగ్రహం వద్ద రూ.94 లక్షలతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. శనివారం వంతెన పనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..వంతెనను నాణ్యాతా ప్రమాణాలతో నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజల రాకపోకలకు అనుకూలంగా ఉండేలా దాదాపు పది మీటర్ల వెడల్పుతో విశాలంగా నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. పనులను మరింత వేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, భాను, వాసు, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం సంధ్యారాణికి ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-అల్వాల్

ప్రభుత్వ బాలికల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి పదవీ విరమణ సందర్భంగా పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి విజయ కుమారి ముఖ్యతిథులుగా హాజరయ్యారు. సంధ్యారాణి 11 ఏండ్లుగా గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలుగా పని చేశారు. ఆమె పాఠశాలలో పనిచేసిన కాలంలో శిథిలావస్థలో ఉన్న భవనాన్ని ప్రో కర్మ, ఇతర దాతల సహకారంతో అభివృద్ధి చేశారని విద్యాశాఖాధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలికల అసిస్టెంట్ హెచ్‌ఎం సునీత, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వసంత, రమేష్, ఎంఈఓ మురళీకృష్ణ, సంధ్యారాణి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

10 నుంచి 12 వరకు 'విజ్ఞాన్ ప్రజ్వాలాన్-2025'

- విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఘట్కేసర్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉన్న విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 10, 11, 12 తేదీల్లో "విజ్ఞాన్ ప్రజ్వాలాన్ 2025" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పోస్టల్, పేపర్ ప్రెసెంటేషన్, ఆటలు, ఇంకా మరెన్నో టెక్నికల్ పోటీలో అన్ని ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవచ్చు. మరిన్ని వివరాలకు అడ్వర్టిస్మెంట్‌లో చూపించిన మొబైల్ నెంబర్లకు కాల్ చేసి తెలుసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు నాయుడు తెలిపారు.

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



నేరేడ్‌మెట్‌లో..



ఘట్కేసర్‌లో..



ఆల్వాల్‌లో..

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- పలు చోట్ల జగ్జీవన్ రామ్ గ్రహాలకు పలువురు నివాళి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేద్దామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, రావుల అంజయ్య, జేపీసీ వెంకన్న , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక నగర్ డివిజన్‌లో

మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వినాయక నగర్ డివిజన్‌లోని బీఆర్ అంబేద్కర్, బాబు జాగ్జీవన్ రామ్‌ల విగ్రహాలకు కాంగ్రెస్ నాయకులు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పిట్టల శ్రీనివాస్, నాయకులు పాండు రంగాచారి, బాలాజీ నేత, మధు, అనిల్ వంశీ, సందీప్, నరేందర్, కృష్ణ, అర్వ రాజు, చంద్ర కాంత్, సూర్య ప్రతాప్, పిఎస్ఆర్ గ్రూప్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్ మల్కాజిగిరిలో

ఓల్డ్ మల్కాజిగిరిలోని బొడ్రాయి వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్‌లు నివాళులర్పించారు. శుక్రవారం గుజరాత్‌లోని జాం నగర్‌లో భారత వైమానిక దళ పైలట్ సిద్దార్థ యాదవ్ మరణానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నందు యాదవ్, సునీల్ యాదవ్, జోగు వెంకటేష్, వేణు యాదవ్, వెంకట్ యాదవ్,రవి, ఆచార్య జైకృష్ణ, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘట్కేసర్‌లో..

బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నివాళి కార్యక్రమానికి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే లిమలిపేద్ది సుధీర్ రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్ , కొంతం అంజి రెడ్డి, మాజీ బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ , ఉపాధ్యక్షుడు నాగరాజు, కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు మాజీ సర్పంచ్ వేముల మమతా గౌడ్, తదితరులున్నారు.

ఆల్వాల్‌లో..

ఆల్వాల్ సర్కిల్‌లోని సీఆర్ బ్యాంక్వెట్‌లో, నాగిరెడ్డి నగర్ కాలనీ క్రాస్ రోడ్ సమీపంలో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా సమావేశంలో పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు ఆచార్య, జిల్లా నాయకులు చింతల మాణిక్య రెడ్డి, ఎస్. మల్లారెడ్డి, సునీత యాదవ్, అజయ్ రెడ్డి, కార్తీక్ గౌడ్, సూర్య తదితరులు నివాళలర్పించారు.

వెంకటాపురంలోని యాదమ్మ నగర్‌లోలో..

135వ డివిజన్ వెంకటాపురంలోని యాదమ్మ నగర్‌లో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతికి ఎమ్మెల్యేమర్రి రాజశేఖర్‌రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అమ్మవారి గుడి వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్,కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ , మధు, రాము, వెంకటేష్, సురేష్, నరసింహ, పవన్, లోకేష్, సతీష్, రమాదేవి పాల్గొన్నారు.

మేడ్చల్‌లో..

మేడ్చల్ మండలంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. మేడ్చల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్, గుడ్లపోచంపల్లిలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పలువురు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్, కుండా భానుచందర్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, మారేపల్లి సుధాకర్, మాజీ కౌన్సిలర్లు హేమంత్ రెడ్డి,బేరి బాలరాజ్, దొడ్ల మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్, నాయకులు మర్రి నర్సింహ రెడ్డి, సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్, తదితరులున్నారు.

చర్లపల్లిలో..

నాచారం రాఘవేంద్ర నగర్‌లో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. దళిత సంఘాల జేఏసీ వ్యవస్థాపకుడు నల్ల రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, మాకుల సంజన్న, దేవులపల్లి యాదగిరి, ఎమ్మార్పీఎస్ అంజి మాదిగ, ఆరెపోగు ప్రమోద్, వేముల మారయ్య, అశోక్, ఏళ్ల సంతోష్, రమేష్,బొడ్డు శివ, బొజ్జ యాదగిరి, దాసరి కర్ణ, హెచ్‌ఆర్ మోహన్, మామిడాల సంతోష్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, నరసింహ, వాసు, రఫిక్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడలో..

బాబు జాగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ యూత్ కుషాయిగూడ ఆధ్వర్యంలో కుషాయిగూడ కూరగాయల మార్కెట్ యార్డ్ దగ్గరలోని బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, పండాల శివకుమార్ గౌడ్, పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, యాదగిరి, అనిల్ బాబు, యావపురం రవి, చల్లా వెంకటేష్, పండాల గణేష్ గౌడ్, చిదం బాల్నర్సింహా వంశరాజ్, హనుమంతు, దయానంద్, క్రాంతి, సాకేత్, బుడంపల్లి వెంకటేష్, ఉల్లిగడ్డ వెంకటేష్, దుసరి శంకర్, బాలరాజు, నీరుడు బాబు, మల్లేష్, శ్రవణ్, లక్ష్మణ్, స్వామి, శ్రీ రాములు, నాని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో..



చర్లపల్లిలో..



జవహర్ నగర్‌లో..



పోచారంలో..

పోచారంలో..

పోచారం మున్సిపల్ పరిధిలో కాచివాని సింగారంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతిని కాచవాని సింగారం మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చుంచు నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ప్రధాన కార్యదర్శి కిన్నెర రత్నాకర్, కిన్నెర రవి, ఎండీ ముస్తఫా, నాగరాజ్, వెంకటేష్, సాయికుమార్, చితులూరి శ్రీనివాస్ గౌడ్, సాయితేజ, మధు ఉన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేరేడ్‌మెట్ ప్రధాన కూడలి ఎక్స్ రోడ్డులో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా నికి నేరేడ్‌మెట్ షెడ్యూల్డ్ కులాల పరి రక్షణ సంఘం, ఎస్సీఆర్పీ సొసైటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులందరూ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకుముందు పాత నేరేడమేట్ అంబేద్కర్ భవన్‌లో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అధ్యక్షులు పీఎస్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రధాన కార్యదర్శి గంగాధరి కష్ణ, తదితర కమిటీ సభ్యులు, బస్తీ వాసులు పాల్గొని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేశారు.

విద్యతో పాటు క్రమశిక్షణ అవసరం

- సెరినిటీ స్కూల్ స్పెషల్ కరస్పాండెంట్
నోముల జంగిరెడ్డి



నవతెలంగాణ-కీసర

విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని, విద్య అంటే కేవలం పుస్తకాల చదువు మాత్రమే కాదని, మంచి ప్రవర్తన, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తీర్చిదిద్దడం కూడా విద్యా వ్యవస్థ లక్ష్యం అని సెరినిటీ స్కూల్ స్పెషల్ కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు. శనివారం నాగారం సెరినిటీ మోడల్ హైస్కూల్లో ఐఐటీ ఫౌండేషన్ పరీక్షల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతుల విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా నోముల జంగిరెడ్డి, ముఖ్య కార్యదర్శి నోముల వసంత రెడ్డి విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జంగిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి విద్య, జ్ఞానం పెంపొందించడం, అన్ని రంగాల్లో సిద్ధం చేయడమే లక్ష్యమని తెలిపారు. విద్యతో పాటు ఆటల పోటీలు, యోగా, వ్యాసరచన వంటి రంగాలలోనూ విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుబ్బారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

సాయి సిద్దార్థ హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే

- 9 మంది విద్యార్థులకు రూ.25 వేల నగదు అందజేత



నవతెలంగాణ - జవహర్ నగర్

దమ్మాయిగూడలోని సాయి సిద్దార్థ నగర్‌లోని సాయి సిద్దార్థ హైస్కూల్‌లో యూకేజి నుండి ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ వేడుకలను శనివారం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పిల్లల చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజీ కౌన్సిలర్ ముప్పా శ్రీలత రామారావు పాల్గొని పాఠశాల యాజమాన్యం ప్రకటించిన గతేడాది పదో తరగతి లో 10గ్రేడ్ సాధించిన కీర్తన, బిందు, సహస్ర, బోధిని, ప్రేమ్ చరణ్, సాయి హేమంత్, దీక్షిత, సంయుక్త, గీతిక, జాగృతి, 9 మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా రూ.25 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సత్య మాట్లాడుతూ చిన్న తనంలోనే పిల్లలకు మంచి అలవాట్లను నేర్పించాలని, నేటి బాలలే రేపటి పౌరులని గుర్తు చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమ తులను అందజేశారు. చిన్న తనం నుంచే పిల్లలకు చదువుతూ పాటు క్రీడలు, వారికీ ఆసక్తి ఉన్నా రంగాలలో వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరంలో నూటికి నూరు శాతం ఉత్తమ ఫలితాలను సాధిస్తామని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి తండ్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. షాపూర్ నగర్‌లో తన నివాసం వద్ద నియోజక వర్గ ప్రజలతో శనివారం కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల సంక్షేమనికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘం నాయకులు,మహిళ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

వెర్ ఈజ్ ద పార్టీ రెస్టారెంట్ ప్రారంభం..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మాదాపూర్ 100 ఫీట్ రోడ్డులో ఏర్పాటు చేసిన వెర్ ఈజ్ ద పార్టీ రెస్టారెంట్‌ను శనివారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పార్థసారథి, మాదాపూర్ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, భిక్షపతి ముదిరాజ్, మియాపూర్ బీఆర్ఎస్ నాయ కురాలు రోజా, కలిదిండి. కిరణ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులకు అడ్డుకట్ట పడేదెప్పుడు..

- కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలకు కళ్లెం వేసేదెవరు..?
- పది ఫలితాలు రాకముందే అడ్మిషన్లు ప్రారంభం
- ఇంటర్ అడ్మిషన్ల కోసం ఆఫర్ల వెల్లువ
- అయోమయానికి గురవుతున్న తల్లిదండ్రులు
- అడ్డగోలు దోపిడీకి రంగం సిద్ధం చేసిన కార్పొరేట్ సంస్థలు
- నిబంధనలకు నీళ్లొదులుతున్న కార్పొరేట్, ప్రయివేటు స్కూల్స్
- అధిక ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోని విద్యాశాఖ

నవతెలంగాణ-బాలానగర్

ప్రయివేటు పాఠశాలల్లో ఫీజులు భారీగా పెరిగాయి. పలు స్కూళ్లు, కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను దాదాపు పూర్తి చేశాయి. ఇందుకోసం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ముఖ్యంగా కార్పొరేట్ స్కూళ్లతో పాటు కళాశాలలు కొంత పేరున్న స్కూళ్లల్లో క్రితం ఏడాదితో పోలిస్తే 20-25 శాతం మేర ఫీజులను పెంచినట్టు సమాచారం. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాలన్న ప్రభుత్వ ఆలోచన ఆచరణలోకి రాకపోవడంతో ఇష్టారాజ్యంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే గరిష్ఠంగా 10శాతం కంటే తక్కువగానే ఫీజులను పెంచుకోవాలన్న మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాన్ని కూడా ప్రస్తుతం పాటించడం లేదు. దీంతో ఫీజుల చెల్లింపుపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు సంపాదనే ధ్యేయంగా పలు విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చటంతో విద్యను కొనలేక తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్న పరిస్థితి చోటుచేసుకుంటుంది. పదవతరగతి పరీక్షలు ముగియకముందే కార్పొరేట్, ప్రయివేట్ కళాశాలలు అడ్మిషన్ల పేరుతో అడ్డగోలు ఫీజుల దోపిడీకి తెరలేపారు. ఈ ఏడాది పదో తరగతి చదువు పూర్తికానున్న విద్యార్థుల వివరాలు, ఫోన్ నెంబర్లను తెలుసుకుని అక్కడ డేగల్లాగా వాలిపోతున్నారు. ఇంటర్‌లో చేరేవారికి సంవత్సరానికి దాదాపు రూ.80 వేల నుంచి లక్షల వరకు వసూలు చేస్తున్నారు. . నిబంధనల ఉల్లంఘన యథేచ్ఛగా కొనసాగుతున్నా విద్యాశాఖాధికారులు నిద్రమత్తులో జోగుతున్నారని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే తమ పిల్లల విషయంలో తల్లిదండ్రులు భయపడిపోతున్నారు. నగర, శివారు పరిధిలోని పలు ప్రాంతాలల్లో పాఠశాల యాజమాన్యాలు తమ అభీష్టం మేరకు ప్రతి సంవత్సరం ఫీజులను ఇబ్బడి ముబ్బడిగా పెంచేస్తున్నారు. చాలా సందర్భాలలో వీటి నియంత్రణకు తగిన చట్టాలు ఉన్నాయా లేదా అని ఆలోచించకుండా తమ ఇష్టానుసారంగా కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యవహరిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో ఒక్కపూట వస్తులుండి పిల్లల చదువుల కోసం ఆరాటపడుతూ ఓవైపు జీవన పోరాటం చేస్తున్నారు. పెరుగుతున్న ఇంటి అద్దెలతోపాటు నిత్యావసర ధరలు, విద్యుత్ బిల్లులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల భారంతో చిన్నాభిన్నమైన జీవితాలు కుటుంబ భారంతో సతమతమవుతున్నారు.



యాజమాన్యాలపై చర్యలేవీ..?

నిబంధనలు పాటించని యాజమాన్యాలపై విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోకపోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపూ లేకుండా పోతోంది. నర్సరీ నుంచి పదవ తరగతి వరకూ ముందస్తు అడ్మిషన్లకు తెరలేపి అందిన కాడికి దండుకుంటున్నాయి. నర్సరీకే రూ.10 వేల నుంచి రూ. 25 వేల వరకూ ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారు. దీనికి స్కూల్ యూనిఫాం, పుస్తకాలు అదనం. వీటన్నింటిని అంగీకరించి ముందుగానే అడ్మిషన్ ఫీజు మొత్తం చెల్లించాలి. లేకపోతే అడ్మిషన్ ఇచ్చేదే లేదని తెగేసి చెబుతున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం పదవ తరగతిలోపు విద్యార్థులకు రూ.10 వేలలోపే ఫీజులు వసూలు చేయాల్సి ఉంది. కానీ, ఈ నిబంధన ఎక్కడా అమలుకు నోచుకోవడంలేదు.

ఆగడాలకు అడ్డుకట్ట వేసే వారేరీ.?

తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని ప్రయివేటు స్కూల్స్ వైపు మొగ్గుచూపుతున్నారు. దీని ఆసరాగా తీసుకున్న కార్పొరేట్, ప్రయివేటు స్కూల్స్ యాజమాన్యాలు నిబంధనలకు నీళ్లొది వసూళ్ల పర్వానికి తెరలేపుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ విద్యా సంస్థ కూడా డొనేషన్లు వసూలు చేయకూడదు. పాఠశాలల్లో, కళాశాలలో తాము వసూలు చేసే ఫీజు వివరాలను తరగతుల వారీగా నోటీసు బోర్డులో ఉంచాలి. కానీ, ఈ నిబంధన ఏ ఒక్క పాఠశాలలో కూడా అమలవుతున్న దాఖలాలు కనిపించడం లేదు.

పాఠశాలల దందాలు విపరీతంగాపెరిగిపోతున్నాయి..



ఓల్డ్ బోయిన్ పల్లి, ఫిరోజ్ గూడ, బాలానగర్, రాజు కాలనీ, గౌంనగర్, హైదరాబాద్ నగరంలోని నడిబొడ్డులో ఉన్న ప్రాంతాలలో సీబీఎస్ఈ, స్టేట్ సిలబస్ పేరుతోపేరుతో అనేక పాఠశాలలు విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా వెలిసి వేలకొద్ది ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నా పాఠశాలల దందాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. విద్యాశాఖ వారిచేత ఒక బిల్డింగ్ లో పాఠశాల అనుమతిని తీసుకొని అయిదారు బిల్డింగులలో పాఠశాలలను నిర్వహిస్తున్నారు.ఈ పాఠశాలలకు సరైనటువంటి సేఫ్టీ వాల్ లేకపోవడం వలన చాలామంది విద్యార్థిని విద్యార్థులు డ్రగ్స్ మరియు సిగరెట్ లాంటి వ్యసనాలకు లోనవుతు వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఇలాంటి పాఠశాలలను ప్రభుత్వ విద్యాశాఖ వారు తక్షణమే గుర్తించి వాటి ప్రభుత్వ అనుమతిని వెంటనే రద్దు చేయాలి.

-ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి జి. కార్తీక్

రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి..



విద్య వ్యాపారంగా మారిపోయింది. పాఠశాలలు విద్యార్థులకు సమగ్ర విద్యను ఇవ్వకుండా రకర కాల పేర్లతో పాఠశాల స్థాయిలోనే ఐఐటీయన్‌లను, మెడి కోలను, ఐఏఎస్‌లను తయారు చేస్తామని ఊదరగొట్టి పిల్లల భవిష్యతును నాశనం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి. కారణాలేమైనా సరే ఈ చట్టాన్ని తీసుకొచ్చే విషయంలో వెనకడుగు వేయ కూడదు. ప్రయివేటు పాఠశాలలో, కళాశాలలో అడ్మిషన్, ట్యూ షన్ ఫీజు లేకుండా ఇతర ఫీజులనూ పెంచారు. ఆఖరికి డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయని రవాణా చార్జీలనూ పెంచారు. ఫలితంగా విద్యార్థులపై ఆర్థిక భారం పెరుగు తోంది. నిత్యావసర ధరలు పెరిగాయని విద్యా సంస్థలు ఫీజులు పెంచడం సమంజసం కాదు. ఫీజులు ఎందుకు పెంచుతున్నారో రివ్యూ ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం ఫీజులు పెంచడాన్ని వెనక్కి తీసుకోవాలి. లేని పక్షంలో భారత ప్రజాతంత యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) విద్యార్థుల, తల్లిదండ్రుల పక్షాన ఉద్యమిస్తుంది.

-బి. చైతన్య రెడ్డి డీవైఎఫ్ఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి

కేసీఆర్‌కు పదేండ్లు పడితే.. రేవంత్‌రెడ్డి పతనానికి 10 నెలలే పట్టింది

- డివిజన్ అధ్యక్షులు, ఆపై నాయకులు 24 గంటలూ అందుబాటులో ఉండాలి
- లేకపోతే రాజీనామా చేయండి
- బీజేపీ మేడ్చల్-మల్కాజిగిరి అర్బన్ జిల్లా విస్తతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మాజీ సీఎం కేసీఆర్ పతనానికి పదేండ్లు పడితే.. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి పతనానికి కేవలం 10 నెలలే పట్టిందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ మేడ్చల్-మల్కాజిగిరి అర్బన్ జిల్లా విస్తతస్థాయి కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గడిచిన 10 నెలలుగా అనేక సమస్యలపై కొట్లాడుతున్నామనీ, హైడ్రా మీద 3 నెలల పాటు కొట్లాడినామని తెలిపారు. గుడికి కూడా నోటీస్ అంటించిపోయిన దుర్మార్గమైనది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అని విమర్శించారు. హెచ్‌సీయూ భూములు తమ తాత జాగీరుగా విర్రవీగిన రాష్ట్ర ప్రభుత్వానికి దిమ్మ తిరిగే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. పదవిని పొందేటప్పుడు ఉండే ఆరాటం పని చేసేటప్పుడు కూడా ఉండాలన్నారు. రాజీ పడే ప్రసక్తే లేదనీ, డివిజన్ అధ్యక్షుడు, ఆపైన నాయకులు 24 గంటలూ అందుబాటులో ఉండాలనీ, లేకపోతే రాజీనామా చేయాలని సూచించారు. జిల్లా అధ్యక్షుల కోసం విపరీతమైన పోటీ ఉందంటే భవిష్యత్‌లో పార్టీ మరింత బలంగా ఉంటుందనడానికి ఇది సంకేతం అన్నారు. పార్టీ అధ్యక్షులందరూ గొప్పగా పని చేయాలనీ, మచ్చ తేకుండా పని చేయాలనీ, ప్రతి ఒక్కరినీ కలుపుకు పోవాలని విజ్ఞప్తి చేశారు. ఎవరు పోటీ చేసినా వ్యక్తులతో సంబంధం లేకుండా మన గెలుపు కోసం వారు ప్రయత్నం చేస్తారని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి రాష్ట్రంలో 35 శాతం, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో, ఈ జిల్లాలో 52 శాతం ఓట్లు, ఎల్బీనగర్ నియోజకవర్గంలో 65 శాతం ఓట్లు బీజేపీకి వేశారని తెలిపారు. అతివేగంగా నిధులు తీసుకొచ్చి ఖర్చు చేస్తున్న నియోజకవర్గం మల్కాజిగిరి అన్నారు. మన ఎంపీలు కేంద్రం నుంచి మన దగ్గర ఏం పనులు చేపిస్తున్నారు.. ఎన్ని డబ్బులు తీసుకొస్తున్నారు అనే విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కర్తవ్యం మీ అందరి మీద ఉందనీ, అలా చేస్తేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనం గెలవగలం అని సూచించారు. రాజకీయ పార్టీలకు అంతిమ గీటురాయి గెలుపు ఓటములే అన్నారు. వక్ఫ్ బిల్లు అనేక సమస్యలకు పరిష్కారం అందిస్తుందనీ, అనేక మంది 30-40 ఏండ్లుగా భూ సమస్యలపై పడుతున్న బాధలకు పరిష్కారం ఇవ్వనుందని తెలిపారు.

చిరంజీవి హాస్పిటల్‌లో హైబ్రిడ్ వ్యాస్క్యులర్ చికిత్సలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

చిరంజీవి హాస్పిటల్లో హైబ్రిడ్ వ్యాస్క్యులర్ చికిత్సలు, అత్యాధునిక వైద్య సేవలను పేద ప్రజలకు అందు బాటులోకి తేవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చిరం జీవి హాస్పిటల్ అధినేత డాక్టర్ సంజీవరావు అన్నారు. ఇటీవల అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ఇద్దరు పేషెంట్లకు హైబ్రిడ్ చికిత్సలందించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. చికిత్సానంతరం కోలుకున్న ఆ ఇరువురు పేషెంట్లు.. చిరంజీవి హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞ తలు తెలియజేశారు. కేపీహెచ్బీ కాలనీలోని చిరంజీవి హాస్పిటల్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశ ంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ సంజీవరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో మరెక్కడా లేని అత్యాధునిక హైబ్రిడ్ వ్యాస్క్యులర్ చికిత్సలను చిరంజీవి హాస్పిటల్లో అందిస్తు న్నామన్నారు. అంతర్జాతీయ స్థాయి హైబ్రిడ్ చికిత్సలతో పేషెంట్ల పాదాలకు.. వారి ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నా మన్నారు. ఇప్పటి వరకు 100కి పైగా అత్యంత క్లిష్టమైన కేసుల్లో హైబ్రిడ్ చికిత్సలందించి మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. హైబ్రిడ్ చికిత్సల్లో గొప్ప మైలురాళ్లుగా నిలిచిపోయే రెండు చికిత్సలను తమ హాస్పిటల్ నందు ఇటీవల విజయవంతంగా నిర్వహించామని అన్నారు. యాంజియోప్లాస్టీ, స్టెంటింగ్, ఓపెన్ సర్జరీలను అత్యాధునిక నైపుణ్యంతో సంయుక్తంగా నిర్వహించడాన్ని హైబ్రిడ్ చికిత్సగా పిలుస్తామని వివరించారు. సిద్ధయ్య అనే పేషెంటుకు ఉదార పొట్ట భాగంలో డీవీటీ సమస్య కారణంగా గతంలో వేరే హాస్పిటల్ నందు ఐవీసీ ఫిల్టర్ అమర్చారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మరెక్కడా ఇంత పెద్ద సంఖ్యలో ఈ చికిత్సలు నిర్వహించలేదని డాక్టర్ సంజీవరావు తెలిపారు. తమ హాస్పిటల్ నందు ఐదువేలకు పైగా వెరికోస్ వెయిన్స్ చికిత్సలు, అనేక అయోటిక్ సర్జరీలు పూర్తి చేసి రికార్డు సృష్టించామన్నారు. రోబోటిక్ ఆర్థోపెడిక్ సర్జరీ సేవలు తమ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నట్టు డాక్టర్ సంజీవరావు వెల్లడించారు. ఈ సమావేశంలో హైబ్రిడ్ చికిత్సలతో స్వస్థత పొందిన సిద్ధయ్య, ఫకీరా పాల్గొని.. తమకు చికిత్స నందించి పునర్జీవితం ప్రసాదించిన వైద్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో చిరంజీవి హాస్పిట ల్ వైద్యులు డాక్టర్ లీనా, డాక్టర్ కె.వంశీకృష్ణ, డాక్టర్ శిల్ప, డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం సుభిక్షం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి
- సన్న బియ్యం తింటూ సంతోషం వ్యక్తపరచిన గర్భిణీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కాంగ్రెస్ ప్రభుత్వ హయం లోనే రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉంటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. శనివారం గాజుల రామారం డివిజన్ పరిధిలోని జయశంకర్ నగర్ కాలనీలో సన్న బియ్యం లబ్దిదారుని ఇంట్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. వారితో భోజనం చేసిన గర్భిణీ స్త్రీ సన్న బియ్యం చాలా బాగా ఉన్నాయని సంతోషం వ్యక్తపరిచారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే రేషన్ షాపుల్లో సన్నబియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని,ప్రజల సొమ్మును దోచుకుని పబ్బం గడుపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,కి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు లబ్ధిదారులతో కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్ బేగ్, లాల్ మొహమ్మద్, మండవ శివ, మరలింగ, పవన్, మహేష్ గౌడ్, వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

దీక్ష కిడ్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దీక్ష కిడ్స్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ, యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ మండల రికగ్నిషన్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ చైర్మెన్‌స్కూల్ కరస్పాండెంట్ పి.శివయ్య, వైస్ చైర్మెన్ మండవ శ్రీనివాస గడ్, నర్సిరెడ్డి జనరల్ సెక్రెటరీ రవికుమార్, వీరన్న హాజరయ్యారు. చైర్మెన్ శివయ్య ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ... సాధారణంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు కాన్వొకేషన్ సర్టిఫికేట్ అందించడం జరుగుతుంది. అదేవిధంగా మా పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యను పూర్తి చేసిన చిన్నారి విద్యార్థులకు కాన్వొకేషన్ సర్టిఫికేట్ అందజేయడం చాలా ఆనందంగా ఉందని తన సంతో షాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మా పాఠశాలలో చది వే విద్యార్థులందరికీ మంచి వసతులతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు చిన్నత నం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. దీనికై తల్లి దండ్రులు సహకారం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిం చారు. అదేవిధంగా పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వీరేశం మాట్లాడుతూ... మా పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కూడా అన్ని రంగాల్లో రాణించే విధంగా సమగ్ర అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కాన్వొకేషన్ సర్టిఫికేట్ అనంతరం విద్యార్థిని విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి చూపులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీ రామ్ చిట్ ఫండ్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఉన్న క్రోమ్ షాపింగ్ మాల్ పైన మూడవ అంతస్తులోని శ్రీ రామ్ చిట్ ఫండ్ కార్యాలయంలో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవి ంచింది. ఈ ఘటన పై అగ్నిమాపక శాఖ అధికారి జగన్ మోహన్ వెల్లడించిన వివరాలు.. శ్రీరామ్ చిట్ ఫండ్ కార్యాలయంలో ఫ్యాన్ రాత్రి మొత్తం ఆన్‌లో ఉండటం వల్ల, విద్యుత్ వైర్లు కాలిపోయి.. షార్ట్ సర్క్యూట్ సంభవించి అగ్ని ప్రమాదం జరిగి నట్టుగా వెల్లడించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది ఫైర్ ఇంజిన్ వాహనంతో మంటలను అదుపులోకి తెచ్చినట్టు తెలియజేశారు. ఈ ప్రమాదంలో ఫర్నిచర్, ఫైల్స్, ఫాల్ సీలింగ్ తగలబడ్డాయి.

జనంపల్లి జన్మదిన వేడుకలు..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పీఏసీ చైర్మెన్ అరికెపూడి గాంధీ హాజరై.. శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్,సంజీవరెడ్డి, కార్పొరేటర్ రోజా దేవి, గొట్టుముక్కల భాస్కర రావు, గొట్టుముక్కల పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరు పేరునా పురేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు ఎక్స్‌పోర అవార్డులు



నవతెలంగాణ-బాలానగర్

బోరబండ గాయత్రి నగర్ కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఎక్స్పోర అవార్డులు గెలుచుకున్నారు.హైదరాబాద్ రవీంద్రభారతి ఎక్స్‌పోర అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జె.డి.లక్ష్మీనారాయణ, కృష్ణవే పాఠశాలల చైర్మెన్ రాజు సంగాని, కర్నల్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఎక్స్పోర గొర్గి వెన్ స్టేట్ లెవెల్ మొదటి బహుమతి అఫ్సన్, అహ్మద్, అన్సారీ, రీజినల్ లెవల్‌లో మొదటి బహుమతి ఎస్.కె హదీ్వన్, హుస్సేన్, జెడి లక్ష్మీ నారా యణ చేతుల మీదుగా ఎక్స్పోర అవార్డ్స్ అందుకున్నారు. కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్ టి.వేణుగోపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

భూకబ్జాదారుల బరితెగింపు..

- హైడ్రా కమిషనర్ వచ్చినా లెక్కేలేదంటున్న భూ బకాసురులు
- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

హమ్ కిసీ సే కమ్ నహీ..కౌన్ ఆయాతోభి హమ్ జాన్తే నహీ.. అంటూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలో భూకబ్జాదారు లు బరితెగిస్తున్నారని సీపీఐనియోజకవర్గ కార్యదర్శి ఈ. ఉమామహేష్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ ఏవి. రంగనాథ్ ఈ ప్రాంతానికి వచ్చి రెండు రోజులు గడవకముందే గాజుల రామారం డివిజన్‌లోని సర్వే నెంబర్ 325.లో ప్రభుత్వ భూమిలో పట్ట పగలే అక్రమ నిర్మాణాలు పుట్టగొడు గుల్లా వెలుస్తున్నాయని తెలిపారు. దీంతో ప్రభుత్వ భూమి హారతి కర్పూరంల కరిగిపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం జగద్గిరిగుట్టలోని సీపీఐ కార్యా లయంలో భూ కబ్జాదారులు కనీసం భయం లేకుండా నిర్మాణాలు చేప డుతున్న తీరు విస్మయానికి గురి చేస్తుందన్నారు. కుత్బుల్లాపూర్ మండల కార్యాలయం కూతవేటు దూరంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరు గుతున్న అధికారులు కనీసం వాటిని ఆపకపోవడం పలు విమర్శలకు తావిస్తుందన్నారు. అధికారులు కబ్జాదారులను అరెస్టు చేసి జైలు కు పంప కుండా వాళ్ళను, లేక వాళ్లకు మద్దతు ఇచ్చే నాయకులు, అధి కారులకు లొంగడమే కారణమని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు తుతుమంత్రాంగ చర్యలు తీసుకోకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో వచ్చే వారం ఈ అధికారులపైన కలెక్టర్,హైడ్రా కమిషనర్‌లకు సీపీఐగా పిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..



నవతెలంగాణ-నిజాంపేట్

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత రెడ్డి శనివారం బాచుపల్లిలోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. బాచుపల్లి నివాసి బాలరాజు కు రూ.60వేలు, నిజాంపేట్ కార్పొరేషన్ కొమరమ్మ యాదవ్‌కు రూ.60 వేలు, రమేష్ వరపు వెంకటసూర్య కుమారికి రూ.60 వేలు, టేకుముడి శాంతి ప్రియకు రూ. 60 వేలు, సర్కిల్లోని 125వ డివిజన్ వాసులు సంబోజు మురళి చారికి రూ.60 వేలు, రాముని విజయకు రూ. 40 వేలు, నరసింహారెడ్డికి రూ.47,500, 126వ డివిజన్ కరుణాకర్ రావుకు రూ.60 వేలు, 127వ డివిజన్ మంజులకు రూ.23,500, సూరారం మహమ్మద్ నూర్జంకు రూ.14000, పట్ల రాజిరెడ్డికి రూ.60 వేలు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఈ సహాయం అందించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బోయిని వెంకటేష్,కొలను జీవన్ రెడ్డి, అంజాద్, 125 వ డివిజన్ అధ్యక్షుడు ఎండీ.లాయక్, గఫార్, అజయ్, అమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
ఎల్బీనగర్ -మహేశ్వరం
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభం



నవతెలంగాణ - నాగోల్

నాగోలులోని పీఎంఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహకులు వినీష, దీపికలు ఏర్పాటు చేసిన ఫ్యాషన్ ఫైల్స్ అండ్ సెషన్ ప్రారంభ కార్యమాన్ని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలకు సంబంధించిన చీరలు, జ్యువెలరీ మొదలైనవి సరసమైన ధరలకు అనుగుణంగా కస్టమర్లకు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఎగ్జిబిషన్ను మును ముందు కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాచం సుష్మ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు రౌడీషీటర్ల నగర బహిష్కరణ

పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు





నవతెలంగాణ-హయత్ నగర్

నగరంలో నేరాలకు తావు లేదని,అందుకే రాచకొండ కమినరేట్ పరిధిలో నేరాలకు పాల్పడుతున్న ఇద్దరిని 26(1)యాక్ట్ ప్రకారం నగర బహిష్కరణ చేసినట్లు శనివారం ఉత్తర్వులు జారీ చేసినట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు వెల్లడించారు.నల్గొండ జిల్లా కు చెందిన నల్లపోతు రాజేష్ అలియాస్ మెంటల్ రాజేష్ పై 19 కేసులు, 4 మర్డర్ కేసులు ఉన్నాయని చెప్పారు. అదే విధంగా మీర్ పేట కు చెందిన సూరి అలియాస్ సురేందర్ అలియాస్ మోహిన్ పై 21 కేసులు ఉన్నాయని వెల్లడించారు. అందుకే ఆ ఇద్దరిని కూడా నగర బహిష్కరణ చేసామని, వీళు మరల నగరానికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వీరిపై రెండు సార్లు పీడీ యాక్ట్ నమోదు చేసిన కూడా నేర విధానంలో వారిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో నగర బహిష్కరణ చేసినట్టు తెలిపారు. నగరంలో నేరస్తులకు స్థానం లేదని సీపీ తెలిపారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ -ఎల్బీనగర్

కొత్తపేట్ అంబేద్కర్ బస్తీలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని అంబేద్కర్ బస్తీలో శనివారం ఎమ్మెల్యే పర్యటించారు.ఈ సందర్భంగా బస్తీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. వర్షపునీరు పోవడానికి సరైన ఔట్ లేట్ లేకపోవడంతో వర్షపునీరుతో బస్తీ మునిగిపోతుంది కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా తదితర సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వెంటనే జీహెచ్ఎంసీ ఈఈ శ్రీనివాస్ కు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. వెంటనే ఆ ప్రదేశాలలో పర్యటించి, దానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నికలకు ముందు కాలనీ గుండా నూతన డ్రైన్స్ ఔట్ లేట్ కోసం దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని గుర్తుచేశారు. కానీ పక్కనే ఉన్న ఎన్.టీ.ఆర్.నగర్ కాలనీ వాసులు అభ్యంతరం తెలపగా పనులు నిలిచిపోవడం జరిగింది అన్నారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డితో మాట్లాడి డ్రైన్స్ సమస్యలకు తగు పరిష్కారం చేయాలని కోరారు. ప్రస్తుతం ఈ ప్రదేశంలో నూతన మ్యాన్ హెూల్స్ ఏర్పాటు చేయించి, ఔట్ లేట్ పనుల్లో భాగంగా మధ్యలో పెద్ద రాయి అడ్డుగా రావడం జరిగిన నేపథ్యంలో దానిని తొలగించి ఔట్ లేట్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే బస్తీలో గల్లీలు చిన్నగా ఉండడంతో జీహెచ్ఎం సీ వాహనాలు లోపలికి రాకుండా వీలు లేకుండా ఉందని అన్నారు.అతి త్వరలోనే ఈ పనులు ప్రారంభించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం జీహెచ్ఎంసీ అధికారులు వచ్చి సమస్య పరిష్కారం కోసం బస్తీలో పర్యటించారు. తగు నివేదికను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మహేష్ రెడ్డి,రాంచందర్,బస్తీవాసులు యాదగిరి,కార్తిక్,రమేష్,నారాయణ, శారదా, ఎల్లమ్మ, నర్సమ్మ, పద్మ, వెంకతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డిని సన్మానించిన సీపీ

గ్రామ రక్షణ కోసం మూడు లక్షల విరాళం అందజేసిన సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

నేర రహిత సమాజ నిర్మాణంలో తన వంతు బాధ్యతను నిర్వర్తించి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రూ.మూడు లక్షల విరాళాన్ని మజీద్ పూర్ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి అందజేశారు. ఈ మేరకు సీపీ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపీ ఎస్ శనివారం మజీద్ పూర్ తాజా, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నగరశివారు గ్రామాల్లోని ప్రజలు ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లడం, రైతులు, వ్యవసాయ కూలీలు పొలం పనుల మీద వెళ్లినప్పుడు గ్రామంలో జన సంచారం లేని సమయంలో, వేసవి కాలంలో ఆరుబయట పడుకున్న సమయంలో అపరిచిత వ్యక్తులు చొరబడి దోపిడీ, దొంగ తనాలకు బరితెగించే



అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతో దోహద పడుతాయన్నారు. రాచకొండ పోలీస్ ల సూచనల మేరకు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు తన స్వంత డబ్బులు 3లక్షల రూపాయలను విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామ రక్షణ కోసం తనవంతు సాయం చేయడం సంతోషంగా ఉందన్నారు. నేర రహిత సమాజంలో సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకమైందన్నారు. సీ సీ కెమెరాల ద్వారా దోపిడీ, దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించడం సులభమన్నారు. సంఘ విద్రోహ శక్తులను అరికట్టవచ్చాన్నారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు నేను చేసిన సాయాన్ని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు నన్ను గుర్తించి సన్మానించి, సత్కరించడం ఆనందంగా ఉందన్నారు. ఇక ముందుకూడా గ్రామ అభివృద్ధి కోసం తన వంతు సహాయం చేయడానికి ముందుంటానన్నారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్ ఎస్ హెచ్ ఓ అంజిరెడ్డి, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ రఘుకు ఘన సన్మానం



నవతెలంగాణ - చంపాపేట్

హైదరాబాద్ జిల్లా సౌత్ ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీగా నూతన బాధ్యతలు చేపట్టిన వి.రఘు ను సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ కాజా గజవుద్దీన్, జనరల్ సెక్రెటరీ అజాజ్ అహ్మద్ ఖాద్రి, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ రిజ్వాన్, ఇంచార్జ్ నారాయణరెడ్డి, సుభాష్ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రటరీ, సైదాబాద్ డివిజన్ అండ్ పీస్ కమిటీ సభ్యులు శనివారం స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు, పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎన్డీపీ నాలా నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ - చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో రెడ్డి కాలనీ నందు చేపట్టే ఎస్ఎన్డీపీ నాలా నిర్మాణ పనులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి శనివారం ఎస్ఎన్డీపీ, జలమండలి, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షపు నీటి నాలాతో పాటుగా డ్రైనేజీ వ్యవస్థ కూడా అవసరమైన చోట నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ఎన్డీపీ కింద మంజూరైన రూ.5 కోట్ల 19 లక్షల నిధులతో నాలా అభివృద్ధి పనులు వేగంగా చేపట్టి ప్రజలకు వరద సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కురిసిన భారీ వర్షాల వరదలకు రెడ్డి కాలనీ పరిసర ప్రాంతాలు నీట మునగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనుల్లో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఎస్ఎన్డీపీ ఈ.ఈ రవిశంకర్, డి.ఈ.ఈ అనురాధ, ఏ.ఈ శివ చైతన్య, నాక్ ఇంజనీర్ అవినాష్ రెడ్డి, జలమండలి మేనేజర్ రమ్య భారతి, రెడ్డి కాలనీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ జయేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సామ నర్సింహారెడ్డి, గోపి, నందు, ఉపేందర్, వెంకట్ రెడ్డి, అంబయ్య, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ -హయత్ నగర్

వ్యక్తి అదృశ్యం అయిన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. హయత్ నగర్ ఎస్ ఐ నెహ్రూ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. హయత్ నగర్ లోని మిదాని కాలనీలో నివాసం ఉంటున్న అరిషర్ల పల్లి మచ్చేందర్. ఆరు నెలల కిందట అతనికి వివాహం అయింది. ఇక అప్పటినుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవ జరుగుతుండడంతో 13 నవంబర్ 2024నాడు ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



పేదల ఇంట్లో సన్న బియ్యం ఆనందాలు

ఎమ్మెల్యే రంగారెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పేదల ఇంట్లో సన్న బియ్యం ఆనందాలు వెల్లి విరుస్తున్నాయని, ప్రతి ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని, ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం అబ్దుల్లాపూర్ మెట్ మండలం కేంద్రంలోని రేషన్ షాప్ లో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనేది ప్రజా ప్రభుత్వం ఉద్దేశమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా మొదలగు పథకాలను అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలు సంతోషంగా ఉండాలని సన్న బియ్యం పంపిణీకి సీఎం. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు.నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం ద్వారా 3 లక్షల వరకు స్వయం ఉపాధి కల్పించడం కోసం రుణాలను అందిస్తున్నామని తెలిపారు.ఇలా అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, డీఎస్ఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ లు సుదర్శన్ రెడ్డి, సునీత, ఎంపీడీఓ శ్రీవాణి, మార్కెట్ కమిటీ చైర్మెన్లు చిలుక మధుసూదన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి, సింగల్ విండో చైర్మెన్లు, మాజీ జడ్పీటీసీ బింగిదాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుర్ర మహేందర్ గౌడ్, బుర్ర చంద్రం, ఊషయ్య, శివశంకర్ కాంగ్రెస్ కార్యకర్తలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



నవతెలంగాణ -చంపాపేట్

విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఐసీఏఆర్ క్రీడా సీనియర్ శాస్త్రవేత్త గిరిజనేని అన్నారు. శనివారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని రవీంద్రభారతి పాఠశాలలో ప్రిన్సిపల్ పరిమళ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీఏఆర్ క్రీడా సీనియర్ శాస్త్ర వేత్త వి.గిరిజ వేని హాజరై చిన్నారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడాలని సూచించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పేద అమ్మాయి వివాహానికి అండగా ఉప్పల



నవతెలంగాణ-నాగోల్

ఓ నిరుపేద అమ్మాయి వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త సహాయ, సహకారాలు అందజేసి అండగా నిలిచారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలం కార్మిక చెందిన సరస్వతి -నరసయ్య ల కుమార్తె క్రాంతి వివాహానికి సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని కోరుతూ శనివారం నాగోలు డివిజన్లోని ఉప్పల శ్రీనివాస్ గుప్తను ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పందించిన ఉప్పల శ్రీనివాస గుప్త వారి ఆర్థిక పరిస్థితులు అడిగి తెలుసుకుని మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహానికి తన వంతుగా ఉప్పల ఫౌండేషన్ ద్వారా పూస్తే, మట్టెలు ,చీర, గాజులను అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీ కేంద్రం లైఫ్ టైమ్ మెంబర్ కాసనగోటి రాజశేఖర్ గుప్త , అమ్మాయి తల్లీదండ్రులు పాల్గొన్నారు.

'బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కేటాయించాలి '



నవతెలంగాణ - చంపాపేట్

రాష్ట్రంలో రానున్న ప్రతి ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించి, బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు రాజ్యాధికారం కట్ట బెట్టాలని విద్యార్థుల రాజకీయ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు యెచ్చు సునీల్ అన్నారు. శనివారం హైదరాబాద్ జిల్లా యాకుత్ పురా నియోజకవర్గంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూములు, అగ్రవర్ణాల చుట్టూ అధికారం కాకుండా సమాజంలో ఉన్న పీడిత ప్రజలు అధికారంలోకి రావాలని, వారి సమస్యలను వాళ్లే పరిష్కరించుకునే ఆయుధం ఈ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అందజేయాలని అన్నారు. గ్రేటర్ హైదరాబాదును ఒక యూనిట్ లాగా తీసుకొని రానున్న బల్దియ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు బీసీలకు కల్పించి, వారిని గెలిపించుకునేందుకు పార్టీ శ్రేణులు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఇజ్జగిరి కమలాకర్, జీహెచ్ఎంసీ అధ్యక్షులు భాగవతుల సాయి మహేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సాత్విక రెడ్డి, పాక నవీన్ బాబు, అనిల్ గోకికార్, నందాల అనిల్, వగ్గు వినయ్ , అనికేత్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేర నిరూపణలో ప్రత్యేక పాత్ర సీసీ కెమెరాలది

దేశంలో అత్యధిక కెమెరాలు ఉన్న రాష్ట్రం తెలంగాణ : సీపీ





నవతెలంగాణ-హయత్ నగర్

నేర నిరూపణలో ప్రత్యేక పాత్ర సీసీ కెమెరాలదని, దేశంలో అత్యధిక కెమెరాలు ఉన్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు అన్నారు. శనివారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ జోన్ లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీ టీవీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరై 860 కమ్యూనిటీ సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్ పరిధిలో ఉన్న దేవాలయాల భద్రత కు సంబంధించి ఎనిమిది పోలీస్ స్టేషన్లలో ఉన్న 118 దేవాలయలకు గాను 480 సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారని, 14 కాలనీలు, 4 గ్రామాలకు గాను 380 కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలున్నాయని తెలిపారు. సమాజం పట్ల బాధ్యత తోనే సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రతి పౌరుడు పోలీసులే, క్రైమ్ విషయంలో మనమందరం భాగస్వాములు కావాలని సూచించారు.

ఒక సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానం అని చెప్పారు. మనిషి రోజుకు 8గంటలు పనిచేస్తే.. సీసీ కెమెరాలు 24గంటటూ పనిచేస్తాయని వెల్లడించారు. నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాలు కీలకంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. వచ్చే రెండు నెలల్లో మరో 360 కమ్యూనిటీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రజల సహకారంతోనే ఈ కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగలిగాం అని చెప్పారు. రాచకొండ లో మొత్తం రెండు లక్షల, ఇరవై ఒక్కవేల, యాభై తొమ్మిది సీసీ కెమెరాలు ఉన్నాయాని వెల్లడించారు. ఆయన వెంట ఎల్బీనగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, క్రైమ్ డీసీపీ, ఎస్ బి డీసీపీ, అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు, ఎల్బీనగర్ , వనస్థలిపురం ఏసీపీలు కృష్ణయ్య, కాశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశానికి విశేష సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్

- జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి
- జలమండలిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుక



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో భారత స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎండీ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా ఆయన దేశానికి విశేష సేవలందించారని కొనియాడారు. అలాగే కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రిగా డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ దేశంలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల హక్కులు, అభివృద్ధి కోసం తీవ్రంగా కృషి చేశారని అన్నారు. మనం సైతం ఎంతో మంది మహానుభావులను స్ఫూర్తిగా తీసుకుని వారి ఆశయ సాధన కోసం పని చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ నాయకులు జలమండలి ప్రధాన కార్యాలయం నుంచి ఎల్బీ స్టేడియం వద్దనున్న జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు చేపట్టిన ర్యాలీని ఎండీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఈఎన్సీ- ఆపరేషన్స్ -2 డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, ఆపరేషన్స్ -1 డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, కార్యక్రమం కోఆర్డినేటర్ సీజీఎం పద్మజ, సీజీఎంలు మహ్మద్ అబ్దుల్ ఖాదర్, వినోద్ భార్గవ, ప్రభు, నాగేందర్, చంద్ర జ్యోతి, కేదారేశ్వరి, జీఎంలు, జలమండలి ఎస్సీ ఎస్టీ, బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ యూనియన్ల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా స్వామ్యాన్ని అవహేళన చేస్తున్న కేంద్రం

దేప భాస్కర్ రెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ఆరోపించారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పభుత్వం ప్రజా స్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న విషయాన్ని, భాగస్వామ్య పక్షాల విధానాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరించాలని సూచించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు మహే శ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జల్ పల్లి మున్సిపాలిటీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించినట్టు తెలిపారు. జై భీమ్, జై బాబు జై సంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడయాత్ర ద్వారా దేశ ప్రజలను సమనత్వం, సౌభ్రాత్వంతో చైతన్యవంతం చేశారన్నారు. 11 ఏండ్లగా రాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువలను కాల గర్భంలో కలిపేసే ప్రయత్నం బీజేపీ చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జై బాబు, జగ్జీవన్ రామ్, జై భీమ్ జై సంవిధాన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్,సీనియర్ నాయకులు షేక్ జాంగిర్, మాజీ కౌన్సిలర్లు యాదగిరి, లక్ష్మి నారాయణ, నాయకులు యూసఫ్ ఖాద్రి,తయాబ్ దహని,ఫజిల్ ఖాద్రి, చంద్రమౌళి, నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

అనాథ విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ - సిటీబ్యూరో

అనాథ విద్యార్థులకు మేమున్నామంటూ రిటైర్డ్ ఉద్యోగి అల్లాడి లక్ష్మీనారాయణ సువర్ణ దంపతులు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఉదారతను చాటుకున్నారు. వనస్థలిపురం హిల్స్ కాలనీలోని శ్రీ ఆదిత్య ఐఐటీ కాన్సెప్ట్ స్కూల్లో వి.మహేష్, పి.గోపి అనే అనాథ విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారు. వారి పరిస్థితి తెలుసుకొని ఆ విద్యార్థులకు తమ నివాసంలో పదివేల రూపాయలను బుక్స్ మరియు దుస్తుల కోసం ఆ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ ఆదిత్య స్కూల్ చైర్మెన్ కె ఎస్ వి సుధాకర్ మాట్లాడుతూ .. ఎల్బీనగర్లోని అనాథ విద్యార్థి గృహంలో ఉంటూ ఈ విద్యార్థులకు మా పాఠశాలలో ఉచిత విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల పరిస్థితిని తెలుసుకొని వారికి ఆర్థిక తోడ్పాటు అందించడం చాలా అభినందనీయమని అన్నారు. అనాథ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయాన్ని ఆ దంపతులు అందిస్తూ ఉండడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత, అడ్మిన్ ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు, అనాథ అతిథి గృహ నిర్వాహకులు రాజేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి'

నవతెలంగాణ-నాగోల్

వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రుల వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను నిరుపేదలు సద్వినియోగించుకోవాలని ఎస్ఎంఎస్ డెవలపర్స్ ఎండీ సవిత రెడ్డి, కిమ్స్ సన్ షైన్ ఆస్పత్రి వైద్యురాలు డాక్టర్ శ్రీవిద్య అన్నారు. కిమ్స్-సన్ షైన్ హాస్పిటల్స్ బేగంపేట్ వారి సౌజన్యంతో ఎస్ఎంఎస్ డెవలప్ వారి ఆధ్వర్యంలో నాగోల్ లో శనివారం ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ షుగర్, బిఎంఐ ఈసీజీ, జనరల్ కార్డియో, ఐ, డెంటల్, స్కిన్, ఫిజియోథెరపీ,వివిధ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 100 మంది కంటే ఎక్కువ పాల్గొని వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి సంబంధించిన డాక్టర్లు పలు సూచనలు చేశారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, ఫిజియోథెరపీ, డెంటల్, ఐ స్పెషలిస్ట్, స్కిన్ స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

భారతీయ సంస్కృతికి ప్రతిబింబాలు పండుగలు

- జస్టిస్ లక్ష్మీ నారాయణ



నవతెలంగాణ-కల్చరల్

భారతీయ సంస్కృతికి ప్రతిబింబాలు పండుగలని అవి మనుష్యుల మధ్య స్నేహ బంధాలను పెంచుతాయని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి అన్నారు. నవ్య సాహితీ సమితి నవ్య నాటక సమితి నిర్వహణలో తెలుగు విశ్వవిద్యాలయం లోని ఎన్‌టీఆర్ కళా మందిరం లో జరిగిన విశ్వా వసు నామ ఉగాది వసంతోత్సవం కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ఆరంభించారు అనంతరం ప్రముఖ కవి ఆచార్య ఫణీంద్ర రచించిన శ్రీ రామాయణ తారావళి దృశ్య కావ్యం ఆవిష్కరించి మాట్లాడారు. పద్య రూపంలో ఫణీంద్ర కన్నులకు కట్టినట్లు రామాయణం లోని అద్భుత ఘట్టాలు ఆవిష్కరించారని అభినందించారు సంస్థల అధ్యక్షుడు వెమరాజు విజయ కుమార్ స్వాగతం పలికిన సభలో తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య గౌరీ శంకర్ రాష్ట్ర ఖజానా అండ్ లెక్కల శాఖ ఉప సంచాలకులు జి వసుంధర తదితరులు పాల్గొనగా కార్యదర్శి సుధారాణి నివేదిక సమర్పించారు హరనాథ్ బాబు,లక్ష్మి మానస కార్యక్రమం పర్యవేక్షణ చేశారు. తొలుత నాట్య గురువు మాధవీ మాల శిష్య బృందం వాసంతిక నృత్య రూపకం కన్నుల పండుగగా ప్రదర్శించారు

అన్ని వర్గాలకు కాంగ్రెస్ సమ ప్రాధాన్యం



- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీసీ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-బంజారా హిల్స్

లౌకిక ప్రజాస్వామ్య దేశంలో అందరి కోసం పనిచేస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ దోహదం చేసిందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీసీ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ సమప్రాధాన్యం ఇస్తోందన్నారు.బాబు జగ్జీవన్ రామ్118 వ జయంతి సందర్భంగా శనివారం ఫిలింనగర్ లోని మహానీయుల విగ్రహాలా వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఏకధాటిగా 25 సంవత్సరాల పాటు పార్లమెంట్ సభ్యునిగా కొనసాగడం నిర్వచనియం అన్నారు. ఈ దేశంలోని అసమానతలను రూపుమాపడానికి అనేకమైన చైతన్య కార్యక్రమాలు చేపట్టి దళితచైతన్య తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నవతెలంగాణ-ఓయూ

సీతాఫల్మండి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ సికింద్రాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్, టీడీపీ సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడు, అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి వి క్రిష్ణ, విద్యాసాగర్, గడ్డం ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ గిరి, టీడీపీ సీనియర్ నాయకురాలు శేషిరేఖ, సీనియర్ నాయకులు చిరంజీవిరాజు, వెంకటస్వామి, శంకర్ ముదిరాజ్, చందర్ ముదిరాజ్, మురళి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ప్రకటించాలని, ఆయన పేరు మీద స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎంఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగలు డిమాండ్ చేశారు. జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆర్ట్స్ కాలేజి వద్ద ఎంఎస్‌ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి విద్యార్థి నాయకులు విద్యార్థుల సమక్షంలో పూలమాలవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. డా.పల్లెర్ల సుధాకర్ మాదిగ, వలిగొండ నరసింహ,డి.బి.ఎస్.ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్, జార్జి రెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్, వేదాంత్ మౌర్య, పరుశురాం మాదిగ, పుల్లయ్య మహేష్ మాదిగ, రాజీవ్ ప్రదీప్ మాదిగ, ఓయూ నాయకులు కోల హరీష్ మాదిగ పాల్గొన్నారు.



బీసీఎస్‌ఎఫ్ అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్, టీఎస్‌పీ అధ్యక్షులు భారీ అశోక్ యాదవ్, టీఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకులు జంపాల రాంబాబు ,అమతం కల్యాణ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఎన్‌ఎస్‌యూఐ నాయకులు శంకర్,అభి, టీఎస్‌పీ నాయకులు గణేష్ ,నవీన్, రాజు,ప్రవీణ్,వెంకట్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



కంటోన్మెంట్ : సామాజిక న్యాయమే బాబు జగ్జీవన్ రామ్ ఆశయమని దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ అన్నారు. నగరంలోని పలు ప్రాంతాలలో జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన దేశ ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా ఇండియా-పాకిస్తాన్ యుద్ధం జరిగినప్పుడు ఆయన రక్షణ శాఖ మంత్రిగా కీలక పాత్ర వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర జ్యోతి,లలిత, విజయలక్ష్మి,శ్వేత ,సంగీత ,ప్రవళిక ,మనీష్, మనోజ్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ : జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు కాంగ్రెస్ రహమత్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరావు,పార్టీ ప్రధాన కార్యదర్శి. గ్యార నాగరాజు, సీనియర్ నాయకులు డి యాదగిరి, డివిజన్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సువర్ణమ్మ, నాయకులు బెన్హర్, సాబన్న, సాయి సురాజ్ , మార్టిన్, జైషల్, ప్రకాష్, శ్రావణ్ గౌడ్, మజీద్ భాయ్, చిట్టి బాబు పాల్గొన్నారు.



మున్నూరు కాపుల ఐక్యతను విచ్ఛన్నం చేయలేరు

- కొండ దేవయ్య పటేల్...

నవతెలంగాణ-బంజారా హిల్స్

కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా కులగణనలో మున్నూరుకాపుల సంఖ్య తగ్గించిందని ఎన్ని కుట్రలు చేసినా మున్నూరు కాపుల ఐక్యతను విచ్ఛిన్నం చేయలేరని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో పటేల్ యూత్ ఫోర్స్ ద్వితీయ వార్షికోత్సవ సభ జరిగింది. విలేకరుల సమావేశంలో మున్నూరుకాపు గర్జన సన్నాహక కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్లు కొత్త లక్ష్మణ్ పటేల్, చందు జనార్ధన్ పటేల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎల్. వేణుగోపాల నాయుడుతో కలిసి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందే మున్నూరుకాపుల జనాభా 40లక్షలకు పైగా ఉందని, ప్రస్తుతం 50లక్షలకు పైగా ఉంటుందన్నారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో మున్నూరుకాపులు కేవలం 13 లక్షలు మాత్రమే ఉన్నట్లు లెక్కలు చూపించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన కులగణనలో సైతం తమకు న్యాయం జరిగిందని,అనేక మంత్రి పదువులు, ఎమ్మెల్యే, ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్ పదువులు దక్కాయన్నారు. కోకాపేటలో రూ.500 కోట్ల విలువైన 5 ఎకరాల భూమిని కేటాయించి ఆత్మగౌరవ భవన నిర్మాణం చేపట్టిందని గుర్తు చేశారు.కాని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గణనలో లక్షలాదిగా తమ సామాజికవర్గాన్ని మాయం చేశారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేషన్ ఇవ్వకపోగా,ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మున్నూరుకాపులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని, రాజకీయంగా అణచివేసేందుకు ప్రభుత్వం ఈ కుట్రజేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధభేరి ప్రకటిస్తున్నామని,మే నెలలో పది లక్షల మందితో సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో మున్నూరుకాపు గర్జన నిర్వహించనున్నట్టు తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 13న నెక్లెస్‌రోడ్డులోని జలవిహార్‌లో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నామని, 15న వేములవాడ మున్నూరుకాపు సత్రంలో పోస్టర్ల ఆవిష్కరణ జరుగుతుందన్నారు. ఆనంతరం పటేల్ గెజిట్, సాధించుకుంటామని,మే నెలలో జరిగే మున్నూరుకాపు గర్జనకు లక్షలాదిగా హాజరుకావాలని సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్వీ మహేందర్ కుమార్, మహిళా అధ్యక్షులురాలు బండి పద్మ, సంఘం భద్రాచలం, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు బాపట్ల మురళీ, అరుణ్ కుమార్, వెంకట్ దాదే, సంధ్యారాణి, శ్రీలత పటేల్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ పటేల్, యూత్ ఫోర్స్ కన్వీనర్ తోట సాయిచరణ్, స్పోర్ట్స్ కన్వీనర్ నిఖిల్, ఐటీ కన్వీనర్లు మధు, ప్రణవ్, అఖిల్ పటేల్, అభిషేక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం దేనికి సంకేతం

- తెలంగాణ ముదిరాజ్ ఐక్యవేదిక

నవతెలంగాణ-బంజారాహిల్స్



చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం దేనికి సంకేతమని తెలంగాణ ముదిరాజ్ ఐక్యవేదిక ప్రశ్నించింది. ఇటీవల జర్నలిస్ట్ గిరీష్, అతని కుటుంబ సభ్యులపై గుర్తు తెలియని దుండగులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపింది. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వేదిక రాష్ట్ర కన్వీనర్ గుండ్లపల్లి శ్రీనివాస్, ముదిరజ్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లదుర్గం సురేష్,అల్లుడు జగన్‌లు శనివారం మాట్లాడారు. ఓ వ్యక్తి నివాసానికి రాత్రి 10 గంటలకు వెళ్లి అర్ధ నగ్నంగా చేసి చెప్పుల దండ మెడలో వేసి కుటుంబ సభ్యులను చిన్నపిల్లలను వదలకుండా పాశవికంగా దాడి చేయడం అమానుషం అన్నారు. వెంటనే దుండగులను అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర సమితి అధ్యక్షులు సతీష్,బబ్లు,ఆనంద్ ముదిరాజులు పాల్గొన్నారు.

జగజ్జీవన్ రాం సేవలు చిరస్మరణీయం

నవతెలంగాణ-కల్చరల్



స్వతంత్ర సమర యోధుడు గా అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ గా కేంద్ర ప్రభుత్వం లో వివిధ శాఖలలో మంత్రి గా బాబూ జగజ్జీవన్ రాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని హైద్రాబాద్ నగర కేంద్ర గ్రంథాలయం సంస్థ చైర్మెన్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి కొనియాడారు. చిక్కడపల్లి లోని వట్టికోట ఆళ్వారు స్వామి నగర కేంద్ర గ్రంథాలయం ప్రాంగణంలో బాబూ జగజ్జీవన్ రాం జయంతి వేడుక జరిగింది. ముఖ్య అతిథిగా ఉపేందర్ రెడ్డి పాల్గొని జగజ్జీవన్ రాం చిత్ర పటానికి పూల మాలలు వేసి మాట్లాడారు. దళిత బహు జన అభ్యుదయానికి కృషి చేసిన రామ్ నాటి ప్రధాని ఇందిరా గాంధీ కి ప్రధాన సన్నిహితుడని గుర్తు చేశారు.భారత దేశ రాజకీయ పటం లో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | ఏప్రిల్ 06 , 2025 | www.navatelangana.com

రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పాదయాత్ర

నవతెలంగాణ-అల్వాల్



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వెంకటాపురంలోని 135వ డివి జన్ కాంగ్రెస్ నాకులు నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ హక్కులు, బాధ్య తలను ప్రజల వద్దకు చేర్చేందుకు ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ ఫయీమ్, మేడ్చల్,మల్కాజిగిరి ఇన్‌చార్జి మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ పాద యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆల్వాల్ సర్కిల్ 'ఏ' బ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్, ఇంచార్జ్ లక్ష్మీకాంత్, ఇతర డివిజన్ అధ్యక్షులు, నాయకులు, ఉన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



జవహర్‌నగర్‌లో..



కాప్రాలో..



బోడుప్పల్‌లో..

నవతెలంగాణ-బోడుప్పల్

భారత మాజీ ఉప ప్రధాని, కేంద్ర మాజీ మంత్రి బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఈ దేశంలోని అన్ని వర్గాల అభివృద్ధికి దోహదపడ్డాయని బోడుప్పల్ కార్పొరేషన్ కమిషనర్ ఎ.శైలజ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పోచారంలో..

పోచారం మున్సిపల్ పరిధిలో కాచివాని సింగారంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతిని కాచవాని సింగారం మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చుంచు నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ ప్రధాన కార్యదర్శి కిన్నెర రత్నాకర్, కిన్నెర రవి, ఎండీ ముస్తఫా, నాగరాజ్, వెంకటేష్, సాయికుమార్, చితులూరి శ్రీనివాస్ గౌడ్, సాయితేజ, మధు ఉన్నారు.

కాప్రాలో..

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జ్ఞానమాల టీం, స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో జమ్మిగడ్డ, బీజేఆర్ కాలనీలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి సతీష్ బాబు, డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, బి ఆర్.ఎస్ నాయకులు రహీం, స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరి రావు , జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు వెంకటసుబ్బయ్య, బాలు, జయరాజ్, శివన్నారాయణ, వెంకటేశ్వర్లు జమ్మిగడ్డ జ్ఞానమాల టీం సభ్యులు, వివిధ సంస్థల సభ్యులు నర్సింహ్మా చారి, రవి నాయక్, దయానంద్, అనిల్ కుమార్, మెకానిక్ కొండల్, నాగేష్, రవి, జాషువా రాములు కాలనీ వాసులు మామిడి శ్రీనివాస్, రవి బిల్లా, నరసింహలి, మహిళలు జి.ఆర్.రెడ్డి నగర్ సభ్యులు ఎల్లయ్య కృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ యూత్ కుషాయిగూడ వారి ఆధ్వర్యంలో కుషాయి గూడ కూరగాయల మార్కెట్ యార్డ్ పక్క వీధిలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి , పండాల శివకుమార్ గౌడ్ , పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య, యాదగిరి, అనిల్ బాబు, యావపురం రవి, చల్లా వెంకటేష్, పండాల గణేష్ గౌడ్, చిదం బాల్నర్సింహా వంశరాజ్, హనుమంతు, దయానంద్, క్రాంతి, సాకేత్, బుడంపల్లి వెంకటేష్, ఉల్లిగడ్డ వెంకటేష్, దుసరి శంకర్, బాలరాజు, నీరుడు బాబు, మల్లేష్, శ్రవణ్, లక్ష్మణ్, కృష్ణ రావు, స్వామి, శ్రీ రాములు, నాని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో..

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ప్రధాన కూడలి లోని ఆయన విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకు లు వంజరి ప్రవీణ, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, బాల నరసింహ, కొయ్యడ జయ పాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిస్సార్ అహ్మద్ ఘోరీ, నరేందర్ , మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి పాల్గొన్నారు.

జవహర్ నగర్‌లో..

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జవహర్ నగర్ పలువురు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

బాలాజీ నగర్‌లోని బాబుజగ్జీవన్ రామ్ విగ్రహానికి జవహర్ నగర్ మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండల సురేందర్, ప్రధాన కార్యదర్శి మొగిలి పాక పరశురాం, తూటి శ్రీనివాస్‌ల ఆధ్యర్యంలో పూలమాలేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి జవహర్ నగర్ కమిషనర్ వసంత, మేనేజర్ నాగేష్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, బీఆర్ఎస్ అధ్యక్షులు కొండల ముదిరాజ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శంకర్, మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ సబ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు,తదితరులు హాజరయ్యారు.


అంబేద్కర్ నగర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ హాల్లో..

బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు అంబేద్కర్ నగర్ బాబు జగ్జీవన్ రామ్ కమిటీ హాల్లో నిర్వహించా రు. కార్యక్రమంలో సదానంద్, కొంపల్లి వెంకట నర్సయ్య, అధ్యక్షు డు న్యాలపల్లి నరేందర్, ప్రధాన కార్యదర్శి బొట్ల అరుణ్ కుమార్, ఎర్ర రాము, గడిపే సునీల్, గోపాల్, గోపి రాజేష్, మహంకాళి భిక్షు, గంధమాల లక్ష్మి, ఉన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని కమిషనర్ ఎన్. వసంత ఆధ్వర్యంలో నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో డీఈ మాధవ చారి, మేనేజర్ నగేష్ బాబు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్స్, జూనియర్ అకౌం టెంట్‌లు తదితరులన్నారు. కాగా జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

శ్రీ సీతారాముల కల్యాణానికి ముస్తాబైన.. కుషాయిగూడ శివాంజనేయ స్వామి ఆలయం



• రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరణ

నవతెలంగాణ - చర్లపల్లి

శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామ స్వామి కల్యాణానికి కుషాయిగూడలోని హనుమాన్ నగర్‌లోని శ్రీ శివాంజనేయస్వామి దేవాలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో, పుష్పాలతో శోభాయమానంగా అలకంరించారు. ఆలయాన్ని సందర్శించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు విశేషంగా నిర్వహిస్తారని శ్రీరామనవమి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గురుంచి అశోక చారి, ప్రధాన కార్యదర్శి వరగంటి హనుమంతు తెలిపారు.

ఆలయంలో ఉన్న పవిత్ర విగ్రహాలు..

- అభయ ఆంజనేయ స్వామి : భక్తులకు అభయం అందించే స్వరూపంలో ఉన్న హనుమాన్ విగ్రహం
- స్వయంభూ యోగలింగేశ్వరుడు: సహజంగా ఏర్పడిన లింగం, భక్తుల శరణు కోరే స్థానం
- సంతోషిమాత : శక్తి స్వరూపిణి, భక్తుల కోరికలను తీర్చే తల్లి
- విజయ గణపతి : ప్రతి కార్యాన్ని విజయవంతం చేసే విఘ్నహర్త
- వల్లి దేవయాని సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శక్తి, ధైర్యం, విజయం ప్రసాదించే దేవాలయం.
- రాహు-కేతు నవగ్రహాలు : గ్రహదోష నివారణ కోసం ప్రత్యేక పూజలతో ఆకర్షించే స్థానం.
- నాగదేవత విగ్రహాలు: సర్పదోష నివారణకు, పూజలు చేయించుకునే భక్తులకు విశేషమైన స్థలం.



శ్రీరామనవమి ప్రత్యేకత

శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా కళ్యాణ మహోత్సవం, హోమాలు, అభిషేకాలు, కుంభార్చన, అన్నదానం లాంటి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఆలయం సంప్రదాయ రీతిలో ముస్తాబై భక్తులకు భక్తి సంతృప్తిని అందిస్తుంది శ్రీరామనవమి ఉత్సాహ కమిటీ సభ్యులు తెలిపారు.

కల్యాణ మహోత్సవం విశేషాలు..

ఉదయం ప్రత్యేక అభిషేకం, పుణ్యాహవచనం

శ్రీ సీతారామ కల్యాణం :మంగళవాయిద్యాల నడుమ, వేదమంత్రాల గానం మధ్య కళ్యాణోత్సవం. భక్తుల కోసం అన్నసంతర్పణం (అన్నదానం)

మంత్రోచ్చారణలతో భక్తుల సంకల్పాలు, ప్రత్యేక హారతులు ఈ పవిత్ర వేడుకల్లో పాల్గొని, శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సాక్షిగా చూసి పుణ్యం సంపాదించుకోవాలని ఆలయ కమిటీ భక్తులను ఆహ్వానిస్తోంది.

'బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు'



నవతెలంగాణ-కూకట్‌పల్లి

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా.. ఎమ్మెల్యే కూకట్‌పల్లి ప్రకాష్ నగర్‌లో, అలాగే మూసా పేట్ గూడ్స్ షెడ్ రోడ్‌లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు, బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియ చెప్పే బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ , పగడాల బాబురావు, అంబటి శ్రీను, ప్రభాకర్ గౌడ్, రవీందర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపల్ సర్కిల్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రైటర్ అయితే జగ్జీవన్ రామ్ ఒక ఫైటర్‌గా దళిత అభ్యున్నతికి పనిచేశారని కొనియాడారు. అదేవిధంగా అత్యధిక పార్లమెంటరీ మెంబర్‌గా స్వాతంత్ర సమరయోధులుగా, ఉప ప్రధానిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, ముఖ్య సలహాదారు మట్టా నర్సింలు, మాల మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి పిల్లి రత్నకాంత్, వెంకటేష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్‌లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం ఎస్ఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి శేరి సతీష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్,బాబూ జగ్జీవన్ రామ్ 117 జయంతిని పురస్కరించుకొని శనివారం గండిమైసమ్మ చౌరస్తాలో దళిత సంఘాల ఐక్య వేదిక దుండిగల్ మండల అధ్యక్షులు ఇందారపు ఎల్లయ్య ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. నవతెలంగాణ-దుండిగల్



మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ అన్ని విభాగాల నాయకుల ఆధ్వర్యంలో మూసాపేట్‌లోని గూడ్స్ షెడ్ రోడ్డులోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా.. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ అధ్యక్షతన, దళిత నాయకులు సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమనికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర నాయకులు సురభి రవీందర్ రావ్, నరేందర్ రెడ్డి, కేశవ రావులు హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా.. మూసాపేట్‌లో ఉన్న జాగ్జీవన్ విగ్రహానికి స్థానిక మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి



132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం హోర్జన బస్తీలో ఎం సీ డబ్ల్యూ ఎస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొని, నివాళ్ళులర్పించారు. నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



బాలానగర్ డివిజన్ పరిధిలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని బాలానగర్ నరసాపూర్ చౌరస్తాలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నవతెలంగాణ-బాలానగర్



కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా లో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్, ఎస్సీ అభివృధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధికారిక వేడుకలకు విచేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. నవతెలంగాణ-బాలానగర్



భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా, ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ చౌక్ వద్ద, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు.. నవతెలంగాణ-కూకట్‌పల్లి



భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్‌లో జగ్జీవన్ రామ్ విగ్రహానికి, అలాగే బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి , వివేకానంద నగర్ కాలనిలోని పీఏసీ చైర్మెన్ అరికె పూడి గాంధీ నివాసంలో జాగ్జీవన్ రామ్ చిత్ర పటానికి, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి, పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. నవతెలంగాణ-కూకట్‌పల్లి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

నిజాంపేట్‌లో 4వ రోజు కాంగ్రెస్ భారీ ర్యాలీ



నవతెలంగాణ-నిజాంపేట్

నిజాంపేటలో శనివారం కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్య క్రమంలో భాగంగా మున్సిపల్ కార్పొరేషన్ లోని 2వ,22వ,23వ డివిజన్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్ర కాంగ్రెస్ పార్టీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని తీసుకుందని కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ప్రధాన వీధుల్లోని ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్,పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు,మహిళా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



- **ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దళిత హక్కుల పోరాట యోధుడు,దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ అన్నారు.శనివారం జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లోని కార్యాలయంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేయడంతో పాటు,దళితుల హక్కుల కోసం ఉద్యమించారన్నారు. భారత తొలి ఉప ప్రధానమంత్రిగా,రక్షణ శాఖ,రైల్వే శాఖల వంటి కీలక శాఖలు బాధ్యత వహించి దేశ అభ్యున్నతికి,అభివృద్ధికి పునాది వేశారన్నారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా జాతిపిత మహాత్మా గాంధీతో స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారన్నారు. సామాజిక కార్యకర్త,సంఘ సేవకులు భారత రాజకీయాల్లో తనదైన పాత్ర పోషించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచారని వ్యాఖ్యానించారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.జనార్ధన్,మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ,ఓబీసీ జిల్లా అధ్యక్షులు కే.మహేష్, సత్యలక్ష్మి,జె.మంగ,ఝాన్సీ,తిరుపతమ్మ,లలిత తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలో..

బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని రంగారెడ్డినగర్ డివిజన్ పరిది గాంధీనగర్ కమిటీ హాల్ ప్రాంగణంలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, స్థానికులతో కలిసి బి జె ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు జల్దా రాఘవులు, స్థానిక నాయకులు రంగా శ్రీనివాస్ గౌడ్, మేకల ఎల్లయ్య, తిమ్మయ్య, వాజిద్, నరసింహ, శ్యామ్, గంగాధర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



బాలానగర్ డివిజన్ పరిధి నవజీవన్ నగర్ లో నూతనంగా కాలనీ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా పి.రామ్ మోహన్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఆర్కేరాజు పటేల్, కోశాధికారిగా పి.దయానంద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విశ్వనాథన్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిను కలిశారు. ఈ సందర్బంగా కార్పొరేటర్‌కును శాలువాతో సత్కరించి శుభాకంక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రవీందర్, రవి, సింఘానియా, ఆంజనేయులు, సాయి తదితరులు కార్పొరేటర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

నవతెలంగాణ-బాలానగర్

దళితుల అభ్యుదయానికి నిరంతరం కృషి..

- **మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ డివిజన్ పరిధిలో దళితుల అభ్యుదయానికి నిరంతరం కృషి చేసిన సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ క్రాస్ రోడ్ బాలానగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి సమ సమాజ స్థాపనకు జీవితకాలం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు రాజ్యాంగంలోని చట్టాలను సవరణలను హక్కులను బడుగు బలహీన వర్గ ప్రజల అభివృద్ధికి ఉపయోగించిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ అందజేశారు. దళితుల



అభ్యున్నతికి కృషిచేసిన వారికి దళిత రత్న అవార్డులు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన పాటలు అందరినీ ఎంతగానో ఆహ్లాద పరిచాయి. శ్రీ వెంకటేశ్వర నృత్యనికేతన్ ఆధ్వర్యంలో ప్రతిభా రాజ్ గౌడ్ అధ్యక్షతన చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యాం ప్రకాష్, బాలానగర్ ఏసీపీ షెడ్యూల్ కులాల వివిధ సంఘాల అధ్యక్షులు సభ్యులు సంబంధిత అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాలనీలో మౌలిక వసతుల ప్రాధాన్యత

- **కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళున్నామని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అల్లాపూర్ సొసైటీ కాలనీలో ఉన్న శ్రీ చక్ర నిలయం అపార్ట్‌మెంట్ వారు ఎండి పోయిన వేప చెట్టు వల్ల సమస్యలు ఉన్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే కార్పొరేటర్ స్పందించి, జీహెచ్‌ఎంసీ హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ వారితో క్రేన్ తెప్పించి దగ్గర ఉండి కొమ్మలను ట్రిమ్మింగ్ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పలు కాలనీలలో ప్రజల నుంచి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో డివిజన్‌లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామన్నారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. కాలనీ లలో



మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని అన్నారు. హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్ట్‌మెట్ దాసు, ఎలక్ట్రికల్ లైన్మెన్ కాళి, కాలనీ సభ్యులు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు , జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇన్‌చార్జి కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ ఆదేశాల మేరకు 132 జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ అధ్వర్యంలో శనివారం జీడిమెట్ల డివిజన్‌లోని ప్రసూనా నగర్ నుండి సుచిత్ర, రాఘవేంద్ర కాలని వరకు నిర్వహించారు. పాదయాత్ర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డితో కలిసి జిల్లా ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొరిగే బాలప్ప ,బ్లాక్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, బ్లాక్ సెక్రటరీ ఏ పుల్లం రాజు , డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల ప్రవీణ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుజాత యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు బేకు పల్లవి, బి లక్ష్మి కనకయ్య శోభా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. జాతిపిత



మహాత్మా గాంధీ రాజ్యాంగ రచయిత అంబేడ్కర్ త్యాగాలను తెలియచేస్తు.. ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

దళిత ఐక్య వేదిక ప్రెసిడెంట్ ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత ఆదవరయెమాజీ ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ 118 జయతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా రోడ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ఐక్య వేదిక ప్రెసిడెంట్ ఎడ్ల ప్రభాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత ఆ మహనీయునికి పూలమాల వేసి మహంకాళి సూరి, యాదయ్య, కృష్ణ గణేష్ , హంకాళి సూరి, యాదయ్య, కృష్ణ గణేష్ పాల్గొన్నారు.
నవతెలంగాణ-బాలానగర్



జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..



నవతెలంగాణ-ధూల్ పేట్

భారత మాజీ డిప్యూటీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముంద్రాయి శ్రీనివాస్, ఏర్పుల విష్ణు, నందిపాక చంద్ర శేఖర్, జెగపతి శేఖర్, జె మల్లేష్, విష్ణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సుల్తాన్ బజార్: వైద్య విధాన పరిషత్ (కింగ్ కోఠి)జిల్లా ఆస్పత్రిలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆసపూలమాలవేసి నివాళులర్పించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.



ధూల్ పేట్ : జియాగూడ దుర్గా నగర్ మాదిగ సేవా సంఘంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి సంఘం అధ్యక్షులు జి.రాములు, ప్రధాన కార్యదర్శి మ్యాతరి చంద్రమోహన్, ఉపాధ్యక్షులు పి.చెన్నయ్య, కోశాధికారి బి.మన్యం, ఆర్గనైజర్ సెక్రెటరీ కె.ఆర్ శ్రీనివాస్, సెక్రెటరీ పి.దాసు తదితరులు..నివాళ్ళులర్పించారు.



ముషీరాబాద్: గాంధీనగర్ డివిజన్ లో భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజరై అరుంధతి నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

ముషీరాబాద్: మాజీ ఉపప్రధాని బాబు జగ్గీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగేష్ ముదిరాజ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు ఆయన ఆశయ సాధన ఆయనకు ఘన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెల్ల భిక్షపతి, రమేశ్, స్వామి, నాగ సాయి తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట: బాబు జగ్జీవరావు జయంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీమంత్ గిరి, ఆర్కే బాబు, భూపతి లక్ష్మణ్, డిఎన్ నర్సింగ్, గాజుల గోపాల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ధూల్ పేట్ : ఫలక్ నుమా నాగులబండ అంబేద్కర్ నగర్‌లో డాక్టర్. అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, , ఆధ్వర్యంలో బాబు జగ్జివన్ రామ్ 118 వ జయంతి వేడుకలను బస్తీ కమిటీ సభ్యులు ముఖ్య సలహాదారుడు బి.విజయ్ కుమార్, అధ్యక్షులు సి. బాబురావు, ప్రధాన కార్యదర్శి గోదా ఈశ్వర్, సలహా దారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, డి.పాండు, ఉపాధ్యక్షులు, సి. హెచ్. వినోద్ కుమార్, జి. దేవా కుమార్, సంయుక్త కార్యదర్శులు, గోదా ప్రదీప్ కుమార్, ఎం. ఎల్లేష్ కుమార్, బి. కిరణ్ కుమార్, ఇ. మనోహర్, కోశాధికారి బొర్రా రందీర్ లు పాల్గొని కమ్యూనిటీ హాలో ఆయన చిత్ర పటానికి పుల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.





హిమాయత్ నగర్: మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శనివారం బషీర్ బాగ్ లోని ఆయన విగ్రహం ఎదుట ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గణేష్, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, బీజేపీ, కాంగ్రెస్ నాయకులతో పాటు ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణమాదిగ, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య, వివిధ శాఖల అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ముషీరాబాద్: జగ్జీవన్ రామ్ జీవితం యువతకు ఆదర్శం కావాలి అని తెలంగాణ గౌడ కల్లగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ లు తెలిపారు. బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.



అంబర్‌పేట: భారతదేశ స్వాతంత్ర సమరయోధులుగా బాబు జగ్జీవన్ రాం ప్రత్యేక గుర్తింపును పొందారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి %ు% రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బర్కత్‌పుర్‌లో బీజేపీ నగర కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



అంబర్‌పేట: బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ బాగ్ అంబర్పేట్ డివిజన్ అధ్యక్షులు ఎడెల్లి భాను ప్రకాష్ రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, దశరథ్, శ్యామ్ రావు, శ్రీహరి తదితర నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
11
హైదరాబాద్
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

రాజీవ్ యువవికాసం లోన్‌కు రేషన్ కార్డ్ ఉంటే చాలు..

● కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముండ్రాయి శ్రీనివాస్..



నవతెలంగాణ-ధూల్ పేట్

యువతకు ఉపాధి కి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువవికాసం పథకం లోన్ దరఖాస్తుకు ఆదాయం సర్టిఫికెట్ అవసరం లేదని, రేషన్ కార్డ్ ఉంటే చాలని గోషామహల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముండ్రాయి శ్రీనివాస్ అన్నారు. దీని పై ప్రభుత్వం, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు స్పష్టం చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదాయం సర్టిఫికెట్ కోసం ఎంతో మంది ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ పథకం కింద దర ఖాస్తు చేసేందుకు రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉంటే సరి పోతుందన్నారు. ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఈ పథకం దరఖాస్తు గడువును ఈ నెల 14వ తేదీ వరకు పొడిగించారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్కార్డు, ఆహార భద్రత కార్డు లేని అభ్యర్థులు మాత్రమే మీసేవ కేంద్రాల ద్వారా జారీ చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం నంబరును ఆన్లైన్లో నమోదుచేసి దరఖాస్తు సమర్పించాల్సి ఉంటుందన్నారు. కుల, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, ఫోటో, బ్యాంక్ అకౌంట్ల పాస్ పుస్తకం తో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

'సెంట్రల్ యూనివర్సిటీ భూములను తిరిగి యూనివర్సిటీకి అప్పగించాలి..'



నవతెలంగాణ-ముషీరాబాద్

సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌళిక సదుపాయాల సంస్థ (టిజిఐఐసి) కి అప్పగించడం అన్యాయం అని అట్టి భూములను తిరిగి వెంటనే యూనివర్సిటీకి అప్పగించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్ వి. సంధ్య, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత తదితరులు పాల్గొని ప్రసంగించారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో 369 మంది త్యాగ ఫలితంగా ఏర్పడిన సెంట్రల్ యూనివర్సిటీకి ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం 2,324 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించిందని అన్నారు. పార్లమెంట్ చట్టం ప్రకారం అప్పటి రాష్ట్రపతి ఉత్తర్వులో భాగంగా ఈ యూనివర్సిటీకి చెందిన భూమిని కేవలం విద్యాభివృద్ధికి ఉపయోగించాలని పేర్కొనడం జరిగిందని అన్నారు. ఇప్పుడు అట్టి భూములను పరిశ్రమకు అప్పగించడం సరైనదికాదు అన్నారు. పాశం యాదగిరి మాట్లాడుతూ చెట్లు కొట్టోదని సుప్రీం కోర్టు ఆర్డరు కూడా ఉందని ఆగ్రాలోఒక చెట్టు నరికితే లక్షరూపాయల జరిమానా విధించారని, మధ్యప్రదేశ్లో అటవీ శాఖ వారు ఆదివాసీల చెట్టు నరికితే ఒక చెట్టుకు ఆరవై లక్షలు విధించారని గుర్తు చేశారు. అయితే సెంట్రల్ యూనివర్సిటీలో అన్ని చెట్లను నరికినందుకు ఎంత జరిమానా విధించాలని ప్రశ్నించారు. ఈ జరిమానా రేవంత్ రెడ్డి భరించాలని డిమాండ్ చేశారు. వి.సంధ్య మాట్లాడుతూ హెచ్సీయూ భూములపై ప్రైవేట్ పెట్టుబడి దారుల కన్ను పడిందని అందుకే యూనివర్సిటీ భూములను అప్పనంగా కాజేసేందుకు కుట్రలు పన్నారని విమర్శించారు. ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత మాట్లాడుతూ 2004లో చంద్రబాబు ప్రభుత్వం హెచ్సీయూకు చెందిన 400 ఎకరాల భూమిని ఐఎమ్జికి కేటాయిస్తు తీసుకున్న ఒప్పందాన్ని 2006లో వై.ఎస్ రాజశేఖరెడ్డి ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. అయితే ఆ ప్రైవేట్ సంస్థ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లిన అట్టి ఉన్నత న్యాయస్థానాలు ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ 2024 లో తీర్పునిచ్చాయని గుర్తుచేశాయి. యూనివర్సిటీ భూములను తిరిగి యూనివర్సిటీకి అప్పగించకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ, డిఎటిఏ అధ్యక్షులు ప్రొఫెసర్ మోహినుద్దీన్ డిఎస్ఏ అధ్యక్షులు కె. శ్రీనాథ్, ప్రొఫెసర్ వినాయక్రెడ్డి, ప్రొఫెసర్ వెంకటదాసు, వివిధ సంఘాల నాయకులు బాలరాజు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

హరికథలను భవిష్యత్తు తరాలకు అందించాలి...



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

హరికథలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజ్ఞాభారతి అధ్యక్షుడు శ్రీనివాసా వెంకటర ప్రగడ అన్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు కళ్యాణ్ హంపి థియేటర్ లో నిర్వహిస్తున్న వసంతోత్సవ వేడుకలు ఆరవ రోజు ప్రముఖ భాగవతారిని చలసాని లోహిత నిర్వహణలో సీతా కళ్యాణం హరికథ గానం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీనివాస వెంకటర ప్రగడ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రొయ్యూరు శేష సాయి పాల్గొని సంస్థ అధ్యక్షురాలు పద్మ కళ్యాణి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచలన స్కూల్ ఆఫ్ డాన్స్ అధ్యక్షురాలు పద్మ కళ్యాణి అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడుతున్నారని కొనియాడారు. సభకు ముందు చలసాని రోహిత నిర్వహించిన హరికథ గానం ఆకట్టుకుంది.

తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేయాలి

● ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద విద్యార్థులు తల్లిదండ్రుల నిరసన



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేయడానికి పునః పరిశీలించాలి అని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తెలంగాణ విద్యా శాఖ ఇటీవలి ఆదేశం పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులలో విస్తృత ఆందోళనను రేకెత్తించింది. ఇది వారి విద్యా స్వేచ్ఛను పరిమితం చేస్తుందని, వారి భాషా ప్రాధాన్యతలను విస్మరిస్తుందన్నారు. చాలా మంది తల్లిదండ్రులు, ముఖ్యంగా తెలుగు మాట్లాడని వర్గాలకు చెందిన పిల్లలు, తరచుగా వేరే ప్రాంతాలకు వెళ్లే కుటుంబాల తల్లిదండ్రులు ఈ విధానం ఇప్పటికే వైవిధ్యమైన విద్యా వాతావరణంలో సృష్టించే సవాళ్లను ఉటంకిస్తూ తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ప్రతి బిడ్డకు వారి విద్యా, వృత్తిపరమైన భవిష్యత్తుకు ప్రయోజనకరంగా ఉండని నిర్దిష్ట భాషను బలవంతంగా నేర్చుకోకుండా, వారు తమకు నచ్చిన భాషను నేర్చుకునే స్వేచ్ఛ ఉండాలని కోరారు. తెలుగును తప్పనిసరి రెండో భాషగా విధించడం వల్ల విద్యార్థులు భాషా అవరోధంతో సమస్యలు ఎదుర్కొంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఈ విధానం వలన విద్యార్థుల్లో తీవ్ర గందరగోళం ఆందోళన పరిస్థితి ఎదురవుతుందని తెలుగు ద్వారా ప్రాంతీయ గుర్తింపు సాంస్కృతి కాపాడుకోవడం ప్రాముఖ్యతను ఎంత ముఖ్యమో విద్యార్థులు తమ విద్య ఎంపికలో ముఖ్యంగా భాషా ఎంపికను సంబంధించి తమ సొంత అభిప్రాయం కలిగి ఉండడం కూడా అంతే ముఖ్యమన్నారు. తెలుగును రెండో భాషగా తప్పనిసరి చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాన్ని పునఃపరిశీలించడం విద్యార్థులు తమ అవసరాలు, ఆసక్తులు, నేపథ్యాలకు బాగా సరిపోయే రెండో భాషను ఎంచుకోడానికి అనుమతించడం తెలుగును దశల వారీగా తప్పనిసరి 3వ భాషగా చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు.

ఆధునిక నిర్మాణ స్ఫూర్తి ప్రదాత బాబు జగ్జీవన్ రామ్

● సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పురుషోత్తం



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆధునిక నిర్మాణస్ఫూర్తి ప్రదాత బాబు జగ్జీవన్ రామ్ అని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పురుషోత్తం తెలిపారు. శనివారం మాజీ ఉపరాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రాల శేఖర్ కుమార్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బీహార్ లోని చెంధ్వాలో 1908లో జన్మించారన్నారు. విద్యార్థి దశ నుంచే కులవివక్ష పై పోరాడారు అని తెలిపారు. స్వాతంత్ర ఉద్యమంలో స్వాతంత్ర ఉద్యమం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారు అని తెలిపారు. కేంద్రంలో 30 ఏండ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించారు ఉప ప్రధానిగా పనిచేశారు బాబూజీగా ప్రసిద్ధి చెందిన ఆయన దళిత అభివృద్ధికి సామాజిక సమస్య కోసం పోరాడారు అని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ఉపసంహరించుకొని ప్రతి మహిళకు 2500 ఇస్తామన్న పథకాన్ని వెంటనే అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి సి హెచ్ రాజు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి పి సురేష్ ,ఆఫీస్ రాష్ట్రసెంటర్ ఇన్చార్జి జ్యోతి, ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఏ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స కోసం వచ్చిన రాయల్ బెంగాల్ టైగర్

● వరంగల్ జూపార్కులోని జంతువులకు నగరంలో చికిత్సలు



నవతెలంగాణ-ధూల్ పేట్

మెరుగైన వైద్యసేవల కోసం గ్రామీణ ప్రాం తాల నుంచి ప్రజలు నగరానికి వచ్చి వైద్యం పొందినట్లే వరంగల్ జూలో వృద్ధాప్యంతో అస్వస్థకు గురైన రాయల్ బెంగాల్ టైగర్ నగరంలోని జూ పార్క్‌లో చికిత్స పొందింది. వరంగల్లోని కాకతీయ జూపార్కులో కరీనా అనే రాయల్ బెంగాల్ టైగర్ అనారోగ్యం పాలైంది. అక్కడ వైద్యులు లేకపోవడంతో ఆ టైగర్ను నగరంలోని జవహర్లాల్ నెహ్రూ జూపార్కుకు అధికారులు తీసుకువచ్చారు. 22 సంవత్సరాల వయసు గల కరీనా అనే రాయల్ బెంగాల్ వృద్ధాప్యం, ఇతర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటు ంది. హైదరాబాద జూపార్కులో రెండు వేల పైచిలుకు జంతువులు ఉండగా ఇద్దరు వైద్యులే ఉన్నారు. వీటితోనే ఇక్కడి వైద్యులకు పనిభారం పెరిగింది. ఇక వరంగల్ జూపార్కులోని జంతువులను కూడా ఇక్కడికి తీసుకువచ్చి ఇక్కడి వైద్యుల చేత చికిత్స చేయిస్తుండడంతో వీరికి పని భారం ఎక్కువైంది. వరంగల్ జూలో పెద్దసంఖ్యలో జంతువుల ఉన్నాయి. వాటికి వైద్యచికిత్సలు అందించే వైద్యులు మాత్రమే లేకపోవడం విచారకరం. జంతువులకు అత్యవసర పరిస్థితి ఏర్పడితే నగరానికి తరలించటం తప్ప అక్కడ వైద్యులను నియమించాలని ఆలోచన అధికారులు చేయడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర జూ పార్కుల అధికారులు ఈ విషయంపై స్పందించి వరంగల్ జూలో వైద్యులను నియమిస్తే వన్యప్రాణులను కాపాడుకోవచ్చు అని పలువురు అధికారులు పేర్కొంటున్నారు.

ఆయిల్ ట్యాంకర్ నుంచి పెట్రోల్ తస్కరిస్తున్న ముగ్గురు అరెస్ట్

నవతెలంగాణ-బోడుప్పల్



ఆయిల్ ట్యాంకర్ లో నుంచి పెట్రోల్ తస్కరిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెంగిచెర్ల చంద్రశేఖర్ రెడ్డి ఆయిల్ ట్యాంకర్ ఓనర్. మల్లాపూర్‌కు చెందిన వెంకటయ్య రాఘవేంద్ర టాంకర్ డ్రైవర్ గా పని చేస్తున్నారు. కాగా శనివారం సాయంత్రం చెంగిచెర్ల ఐఓసీఎల్ కంపెనీలో పెట్రోల్ లోడ్ చేసుకొని తిరిగి వెళుతూ మై విలాస్ సమీపంలోని ట్యాంకర్ నిలిపివేసి మూతను తొలగించి అక్రమంగా అందులో నుంచి పెట్రోల్ తీస్తుండగా విశ్వసనీయ సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు ఆ ప్రాంతంలో దాడి చేసి ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు. 30 లీటర్ల పెట్రోల్ స్వాధీనం చేసుకుని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులను తెలిపారు.

చర్లపల్లిలో "జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్"

- రాజ్యాంగాన్ని కాపాడేందుకు ప్రజల్లో చైతన్యం పెంచాలి
- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

నవతెలంగాణ - చర్లపల్లి



చర్లపల్లి డివిజన్లో "జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్" కార్యక్రమాన్ని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో కుషాయిగూడ లో జై బాపు - జై భీమ్ - జై సంవిధాన్ ప్రోగ్రాం ఇంచార్జ్ గణేష్ నాయక్ సమన్వయంతో ఈ కార్యక్రమం సాగింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు రాజ్యాంగ విలువలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నాయని, వారి ధోరణిని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయన చేసిన సేవలను, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పాత్రను ప్రజలకు వివరించారు. రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో, ప్రజలకు రాజ్యాంగ హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, డా. అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, వెంటనే ఆయన క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీతరాంరెడ్డి, చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైళ్లలో మహిళలకు భద్రత ఎక్కడ..?

- పెరిగిపోతున్న లైంగిక దాడులు
- వికలాంగురాలిపై లైంగికదాడి చేసిన నిందితునిపై 2016 ఆర్‌పీడీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి : ఎన్పీఆర్డీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రైళ్లలో మహిళలపై లైంగిక దాడులు పెరిగిపోతున్నాయనీ, భద్రత లేకుండా పోయిందని ఎన్పీఆర్డీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మహిళా విభాగం కమిటీ డిమాండ్ చేసింది. రక్సెల్-సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో అర్ధరాత్రి వాష్ రూమ్‌కు వెళ్లిన ఆటిజం కలిగిన (వికలాంగురాలు) బాలికపై లైంగిక దాడి చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైళ్లలో వరుసగా మహిళలపై లైంగిక దాడులు, దాడులు పెరిగిపోతున్నాయని తెలిపారు. మార్చి నెలలో మేడ్చల్‌కు వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో బాలికపై లైంగిక దాడి యత్నం ఘటన మరువకముందే ఆటిజం గల వికలాంగురాలిపై లైంగిక దాడి జరిగినట్టు తెలిపారు. రైలులలో మహిళలకు భద్రత లేదనే దానికి ఈ మధ్యలో జరిగిన ఘటనలే నిదర్శనం అని తెలిపారు. రైల్వే భద్రత వైఫల్యం మూలంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయనీ, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైళ్లలో పోలీస్ భద్రత పెంచాలనీ, మహిళలకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆటిజం కలిగిన బాలికపై లైంగిక దాడి చేసిన నిందితునిపై 2016 ఆర్‌పీడీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలనీ, బాలికకు మెరుగైన వైద్యం అందించాలని ఎన్పీఆర్డీ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ప్రకటన విడుదల చేసిన వారిలో అధ్యక్షులు కె.చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి కె.నాగలక్ష్మి, కోశాధికారి జె.మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్ రమేష్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ షైన్ బేగం ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- మేడ్చల్



మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ 1976-1977వ సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల 48సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులకు సన్మానం చేసి 48సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని పలువురు విద్యార్థులు నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. సాంస్కృత పాటలు, డ్యాన్సులతో అలరించారు.పూర్వ విద్యార్థులు అప్పంగారి నర్సింహ రెడ్డి,పోచయ్య,నాలబాపని నర్సింహ రెడ్డి, రవికుమార్,మల్లేష్,గిరిజ,ఇందిరా కుమారి, మాట్లాడుతూ 48 సంవత్సరాల తామందరము కలుసుకోవడం చాలా సంతోషం గా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ఆనాటి జ్ఞాపకాలు తలుచు కొని విద్యాబుద్ధులు నేర్పిన గురువుల వల్ల తమందరము ఉన్నత స్థితిలో ఉన్నామని తెలిపారు.కార్యక్రమంలో నాలబాపని నర్సింహ రెడ్డి,వీరేశం,రామచందర్,రవీందర్ చారి, మంజుల, శ్రీశైలం గౌడ్,లక్ష్మారెడ్డి,డీవి నాగేందర్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీస్-ప్రేరేపిత లగ్జరీ, బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

తుక్కుగుడ ఓఆర్అర్ సమీపంలోని లేమూర్ రోడ్డులో గల 20 ఎకరాల్లో బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ గ్రీస్ వైభవం నుంచి ప్రేరణ పొందిన ఆర్కిటెక్చరల్ మాస్టర్ పీస్ బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్‌కు సంబంధించిన బ్రౌచర్‌ను ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్‌లోని అన్వయా కన్వెన్షన్‌లో ముఖ్య అతిథులుగా పుష్ప దర్శకుడు సుకుమార్, జాతీయ అవార్డు గ్రహీత డైరెక్టర్ వంశీ పైడిపల్లి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రిడ్జ్ గ్రూప్ డైరెక్టర్ ఉజ్వాల్ రావు మాట్లాడుతూ "మేం గ్రీస్‌కు చెందిన అసమానమైన అందం, చక్కదనాన్ని హైదరాబాద్‌కు తీసుకురావాలనుకున్నాం. బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ ప్రతి అంశం, దాని అద్భుతమైన ఎలివేషన్స్, హస్తకళా మాగ్నిఫికేషన్ ఈ ప్రాజెక్ట్ ప్రతిబింబిస్తుంది. ప్రతి విల్లా మన్నిక, స్థిరత్వం, విలాసంగా ఉండేలా తగు జాగ్రత్తలు, నాణ్యమైన ముడిపదార్థాలు, వస్తువులను నిర్మాణంలో వినియోగించాం. మేం ఉత్తమమైన, అత్యాధునిక నిర్మాణ పద్ధతులను అనుసరించి పర్యావరణానికి అనుకూలంగా లగ్జరీ గహాలను నిర్మిస్తున్నాం. బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ మొదటి రకమైన పోడియం పార్కింగ్ భావనకు మార్గదర్శకత్వం వహిస్తుంది" అని తెలిపారు. ఇది గేటెడ్ కమ్యూనిటీలో పూర్తిగా ట్రాఫిక్ రహిత వాతావరణంలో ఏర్పాటు చేశామన్నారు. 20 ఎకరాల్లో బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ ఆహ్లాదకరమైన వాతావరణంలో అధునాతన సౌకర్యాలతో అల్ట్రా-లగ్జరీ జీవితాన్ని గడిపేలా 4 అండ్ 5 బీహెచ్‌కే ఈస్ట్ ఫేసింగ్ విల్లాస్ సుమారు లక్ష 39 వేల చదరపు అడుగులలో ఏర్పాటు చేసిన విల్లాస్ హైదరాబాద్‌కి ఇది ఒక గేమ్ చేంజర్‌గా అవుతుందని తెలిపారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ- పేట్‌బషీరాబాద్

పేట్ బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జీడిమెట్ల విలేజ్ వెన్నెల గడ్డ లో పిల్లి శేష్ కుమార్ డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం ఇంటిముందు పిల్లలు షెటిల్ ఆడుతుండగా చెట్టుపై కాక్ పడింది. దీన్ని కేబుల్ తీగతో తీయడానికి ప్రయత్నించగా పైన గల విద్యుత్ తీగలు తగిలి అక్కడిక క్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు, మృతుడు తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట మండలం పవర గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



బాబు జగ్జీవన్‌రావు జయంతి సందర్భంగా ఎల్బీ స్టేడియం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎం. హుస్సేనీ(ముజీబ్) పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన వెంట టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కె. ఆర్. రాజ్ కుమార్, సెంట్రల్ యూనియన్ స్పోర్ట్స్ సెక్రెటరీ శంకర్, ఈసీ మెంబర్ ముఖీమ్, ఈ ఎన్ టి రాజు, ఐటిఐ సత్యనారాయణ, ఈఎస్ఐ రాజ్ కుమార్, ఆర్టీఏ పవన్, లైబ్రరీ వరప్రసాద్, మహేందర్, ఎక్సైజ్ కృష్ణ, ఉస్మాన్, రామ కృష్ణ రెడ్డి పాల్గొన్నారు. నవతెలంగాణ- సిటీబ్యూరో



దళిత సేవా సంఘం ఆధ్వర్యంలో జగ్జీవనరామ్ జయంతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

దళిత సేవా సంఘం ఖైరతాబాద్ బొలి గిద్ద కుమార్, అంజయ్య, ఎ. నర్సింగ్ రావు, ఈ. వెంకటేష్, ఎన్. శంకర్, నర్సింగ్, శంకర్, లోకేశ్, నాగేష్ సూరజ్ కిషన్, బోలిగిద్ద అంజన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ జగ్జీవనరామ్ జయంతిని నిర్వహించారు. టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో సెంట్రల్ సెక్రటరీ చందు, స్పోర్ట్స్ సెక్రటరీ బొలిగిద్ద శంకర్, జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె. ఆర్. రాజ్‌కుమార్, ఈ సీ ముఖీద్, ఈ ఎన్‌టీ రాజు, ఐటిఐ సత్యనారాయణ, ఈఎస్ఐ రాజ్‌కుమార్, ఆర్టీఏ పవన్, లైబ్రరీ వరప్రసాద్, మహేందర్, ఎక్సైజ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ- సిటీబ్యూరో



బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె. ఆర్. రాజ్ కుమార్, కోశాధికారి బాలరాజ్ ఆధ్వర్యం లో శనివారం నాంపల్లిలోని ఆ సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒమర్ ఖాన్, సెంట్రల్ యూనియన్ స్పోర్ట్స్ సెక్రటరీ శంకర్, సంయుక్త కార్యదర్శి ఎం. ఏ. ముజీబ్, గీత, ఈసీ మెంబర్లు శ్రీధర్, ముకీం ఖురేషి, ఏపీఆర్వో వహీద్, కార్యవర్గం తో పాటు ఈ ఎన్ టి రాజు, ఐటిఐ సత్యనారాయణ, ఆర్టీఏ పవన్, ఈఎస్ఐ రాజ్ కుమార్, లైబ్రరీ వరప్రసాద్, మహేందర్, వ్యాయామ కృష్ణ, ఉస్మాన్, రామ్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మీర్ పేట్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీపీఐ(ఎం), దళిత సంఘాల నాయకులు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, వివిధ పార్టీల నాయకులు తదితరులు..
నవతెలంగాణ - మీర్ పేట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
ఆదివారం | ఏప్రిల్ 06, 2025 | www.navatelangana.com

ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నవతెలంగాణ - ఎల్బీనగర్

మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర డివిజన్, రామకృష్ణ పురం డివిజన్ పద్మావతీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశం కోసం, పేద వర్గాలకు ఎన లేని సేవలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్ నేత, సరూర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ , రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి , గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, ఖిల్లా మైసమ్మ ఆలయ చైర్మెన్ సురేష్, తలాటి రమేష్ నేత, ధనరాజ్ గౌడ్, వెంకటేష్ గుప్తా, గుల్షన్, ఇమ్రాన్ ఆలీ, చిక్కుల్ల శివ ప్రసాద్, అంజి రెడ్డి, వీఎస్ ఆర్ శ్రీనివాస్, మహమ్మద్, దక్కయార నాయక్, షఫీ, జగన్నాథం, లక్ష్మీఅరుణ, రేణుక, జయశ్రీ పాల్గొన్నారు.



నవతెలంగాణ - చంపాపేట్

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు బైగల్ల.రవీందర్ అన్నారు. శనివారం చంపాపేట్ డివిజన్ పరిధిలోని చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బైగల్ల రాము, మంత్రి జగన్, రామ్ లక్ష్మణ్ యాదగిరి భాను ప్రకాష్ రెడ్డి, సీపీఐ పార్టీ ఐఎస్ సదన్ డివిజన్ సెక్రెటరీ షేక్ మహమూద్, కృష్ణ ఆనంద్ నాయుడు, ఈశ్వర్, నల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- చంపాపేట్

చంద్రాయన గుట్ట నియోజకవర్గంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం, పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, అనంతస్వామి,వేణు పటేల్,బన్నీ కుమార్, సింగం శ్రీనివాస్, కృష్ణ,కళ్యాణ్,అవినాష్,శివరాజు పాల్గొన్నారు.





నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రాం, మాజీ కౌన్సిలర్లు యాదగిరి, లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి షేక్ జహంగీర్,ఎమ్మార్పీఎస్ నాయకులు దొబ్బల నరసింహ, యంజాల శివకుమార్, రామారావు, యాదగిరి,దానయ్య, కుమార్,దేవేందర్,వై.జంగయ్య, గౌర మురళి కుమార్, నవాజ్, మున్సిపల్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చంపాపేట్ చౌరస్తా, ఎల్బీనగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వంగ మధుసూదన్ రెడ్డి, బీజేపీ చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పాశం శ్రీశైలం, రాంపురం శ్రీనివాస్, యోగిరాజ్, అంజి తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ- చంపాపేట్

నిరుపేదలకు న్యాయం జరిగిన రోజే బాబు జగ్జీవన్ రామ్ నిజమైన జయంతి వేడుకలు నిర్వహించాలని సీపీఐ ఐఎస్ సదన్ డివిజన్ కార్యదర్శి షేక్ మహమూద్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీ వద్ద జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఐఎస్ సదన్ డివిజన్ నాయకులు భిక్షపతి,శివ,సాయి, బాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - చంపాపేట్

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చంపాపేట్ చౌరస్తా వద్ద ఉన్న ఆయన విగ్రహానికి ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి , భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డిలు పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ సదన్ అధ్యక్షుడు గంగి రెడ్డి గిరిధర్, ప్రధాన కార్యదర్శి బొమ్మల ప్రశాంత్, శ్రీకాంత్ రెడ్డి,వెంకట్ రెడ్డి, వినోద్, మహేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



రోషన్ దౌల బస్తీలో ..

హస్తినాపురం డివిజన్ రోషన్ దౌల బస్తీలో ఎమ్మార్పీఎస్ ఎల్బీ నగర్ నియోజకవర్గం కో ఇంచార్జ్ ప్రకాష్ మాదిగ ఆధ్వర్యంలో డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. తర్వాత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మౌలాలి,లుకయ్య ,ఏలీయా ,వేణు సాయి,అడివయ్య తదితరులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ - మీర్ పేట్
మహనీయుల ఆశయాలను నేటి యువత మార్గదర్శకత్వం చేసుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లకు చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, యువజన నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-బడంగ్ పేట్
సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ పాత గ్రామ పంచాయతీ కార్యాలయ సర్కిల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నవారు మల్లారెడ్డి,గడ్డ అన్నారం మార్కెట్ కమిటీ సభ్యులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి,మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు,పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నాగోల్
బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని నాగోల్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. కార్పొరేటర్ వెంట బీజేపీ కార్యకర్తలు, నూతనంగా ఏర్పాటు చేసిన జగ్జీ వన్ రామ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నవతెలంగాణ -దిల్ సుఖ్ నగర్
బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆర్కేపురం, చైతన్యపురి డివిజన్లు, మలక్ పేట ప్రాంతంలో రాజకీయ పక్షాలు, వివిధ సంఘాలు ఘనంగా నిర్వహించాయి. చైతన్యపురి డివిజన్ పరిధిలోని సీపీఐ (ఎం) కార్యాలయంలో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం మనోహర్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ సర్కిల్ సీపీఐ (ఎం) కార్యదర్శి సిహెచ్ వెంకన్న, సీఐటీయూ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, కృష్ణ, లింగయ్య, సుశీల తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహ్మద్ షకీల్ ఆధ్వర్యంలో ఓల్డ్ మలక్ పేటలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంపత్, విఘ్నేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్ పేట్
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మల్లాపూర్,బాలాపూర్, బడంగ్ పేట్ చౌరస్తాలో ఎస్సీ సెల్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బాలాపూర్ సీఐ సుధాకర్,మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఎర్ర జైహింద్, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి,బొర్ర జగన్ రెడ్డి,సీనియర్ నాయకులు బలింగని జంగయ్య, క్యారగరి శ్రీధర్, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, అమృత నాయుడు, పుట్టగల్ల జగన్, పెద్దబావి బాబు, టేకుల సుధాకర్ రెడ్డి, గిరి ముదిరాజ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-బడంగ్‌పేట్
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నాదర్గుల్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ ప్రచండ, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు మారబోయిన నరేందర్, పటేల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నవతెలంగాణ - హస్తినాపురం
బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకోసం నవీన ఒరవడిలకు శ్రీకారం చుట్టిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధి లోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో ఉన్న మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపి రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, డి .కృష్ణ పలువురు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-హయత్ నగర్
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్లో, హయత్ నగర్ లో ఉన్న ఆయన విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, కాంగ్రెస్ నేత ముద్దగౌని రాం మోహన్ గౌడ్, కార్పొరేటర్ లు దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హయత్ నగర్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో..
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను ఆధ్వర్యంలో హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు జాయింట్ బండారి భాస్కర్, దళిత నాయకులు పారంద స్వామి, ఎర్ర రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్పు , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి ఉత్సవాలను ఎర్ర రవీందర్- పారంద స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో..
అర్బన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వన్నెపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట చంపాపేట కార్పొరేటర్ కూడా ఉన్నారు.

నవతెలంగాణ -హస్తినాపురం
హస్తినాపురం డివిజన్ సీపీఐ(ఎం) నందనవనం శాఖ కార్యదర్శి మంథని యాదయ్య ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ సీపీఐ(ఎం) సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ జాతీయవాదిగా పేరు గాంచిన మహనేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దళితుల అభ్యున్నతికి నిర్విరామ సేవలు అందించి అఖండ భారతావని గుండెల్లో పదిలంగా నిలిచిన దళిత తొలి మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, వారి సేవలు అనన్య సామాన్యమైనవని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోహన్ దాస్, శ్రీనివాస్, బుచ్చమ్మ,అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

